


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
శుక్రవారం
24-1-2025
పేజీలు 13
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# బ్లాక్‌లో బ్లాస్టింగ్ మెటీరియల్..!

## జోరుగా సాగుతున్న అక్రమ వ్యాపారం
## పోలీస్ నిఘా కొరవడడంతో ఊపందుకున్న అక్రమ మైనింగ్
## అనుమతులు లేని క్వారీలకు సరఫరా



**అనకాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్**

జిల్లాలో అక్రమ మైనింగ్‌కు మూల కారణం బ్లాస్టింగ్ మెటీరియల్ సరఫరా చేయడమే అని తెలిస్తుంది. అంగట్లో సరుకుల్లా ప్రమాదకరమైన బ్లాస్టింగ్ మెటీరియల్ ఇపుడు అందరి వద్ద కనిపిస్తుంది. ఎటువంటి అవాంతరాలు లేకుండా సులువుగా దొరుకుతుండడంతో అక్రమార్కులు దొరికిన కాడికి దోచుకు పోతున్నారు. అక్రమ మైనింగ్ కావడం వలన సరఫరాదారుడు మెటీరియల్ రేట్లతో సంబంధం లేకుండా ఇష్టానుసారం పెంచి గుట్టు చప్పుడు కాకుండా బ్లాకులో సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్వారీ పరిశ్రమలకు బ్లాస్టింగ్ మెటీరియల్ సరఫరా చేయు వ్యక్తి తప్పనిసరిగా రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారుల నుంచి అనుమతులు పొంది ఉండాలి. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్లాస్టింగ్ మెటీరియల్ ఏ ఏ క్వారీ పరిశ్రమకు ఎన్ని మాగ్జైన్లు ఇచ్చామని లెక్కలను పోలీసులకు చూపాలి. కానీ సదరు సరఫరాదారుడు అనకాపల్లిలో చేసిన అమ్మకాలు రెండు రకాలుగా ఉంటున్నట్లు వినికిడి. కొన్ని మాత్రమే అధికారికంగా లెక్కల్లో చూపించి మరికొన్ని బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని భోగట్టా!. వాస్తవంగా మండలంలోని క్వారీలన్ని రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఉన్నాయి. మరి రూరల్ పోలీసులు ఈ బ్లాస్టింగ్ మెటీరియల్ గోడౌన్ లను గడచిన ఆరు నెలల కాలంలో ఎన్నిసార్లు పరిశీలించారు?. ప్రతి మూడు నెలలకు ఒకసారి వెరిఫికేషన్ కోసం సదరు సరఫరా దారులు పోలీసు స్టేషన్ కు వస్తున్నారా? వస్తె గడచిన మూడేళ్ల నుంచి ఏ మేరకు మెటీరియల్ సరఫరా, నిల్వలలో మార్పులు సంభవించాయో గమనించారా? ఇంతకీ మైన్స్ అధికారులు మిగతా 2లో

# పర్యాటక రంగంలో మోడల్ సిటీగా విశాఖ

## తగిన ప్రణాళిక, కార్యాచరణతో మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టాలి - డీపీఆర్‌లకు తగిన సహకారం అందిస్తామని వెల్లడి - జిల్లా అధికారులతో జరిగిన సమీక్షలో రాష్ట్ర టూరిజం ఎండీ ఆమ్రపాలి

**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్**

ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ విశాఖపట్నంలో పర్యాటకపరమైన అవకాశాలను కల్పించాలని, ఆ రంగంలో విశాఖను మోడల్ సిటిగా తీర్చిదిద్దాలని రాష్ట్ర టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి సూచించారు. పర్యాటక ప్రాజెక్టులు, ప్రణాళికల రూపకల్పన, మౌలిక వసతుల ఏర్పాటు, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై ఆమె జిల్లా అధికారులతో సమీక్షించారు. వీఎంఆర్డీఏ మీటింగు హాలులో టూరిజం, పోర్టు, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, జీసీసీ, అటవీ శాఖ, జూ, వివిధ ప్రయివేటు స్పోర్ట్స్ కాంప్లెక్సుల ప్రతినిధులు, హోటళ్ల నిర్వాహకులు, టూరిజం కౌన్సిల్ సభ్యులతో గురువారం ఉదయం ఆమె ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అడ్వెంచర్, టెంపుల్, బీచ్, కల్చరల్, ఎకో, వైల్డ్ లైఫ్, మెడికల్, బోటింగ్, యాచింగ్, క్రూయిజ్ టూరిజం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. క్రూయిజ్



టూరిజంకు సంబంధించి పోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక టెర్మినల్స్ నిర్మించాలని, దానికి తగ్గ వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. సువిశాలమైన తీరం ఉన్నందున ఇప్పుడు ఉన్న బీచ్ లకు అనుబంధంగా అదనపు బీచ్ లను అభివృద్ధి చేయాలని, దానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. కంబాల కొండ, గంబీరం, తాటిపూడి రిజర్వాయర్లలో బోటింగ్ అవకాశాలపై దృష్టి సారించాలని, జూ పార్కులో అదనపు హంగులు కల్పించాలని చెప్పారు. కొత్త ప్రాజెక్టుల రూపకల్పనకు సంబంధించి అందరికీ ఆమోదయోగ్యమైన ప్రణాళికలు రచించాలని, బడ్జెట్ ప్రతిపాదనలు పంపించాలని ఆమె పేర్కొన్నారు. డీపీఆర్ లు, స్థానిక అవకాశాలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయి నుంచి సహకారం అందిస్తామని ఆమె చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు ఎక్కువ రోజులు విశాఖలో బస చేసే విధంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని, పర్యాటక ప్రాంతాల్లో విరివిగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, పర్యాటకులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ వారిని ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**పీపీపీ విధానంలో అభివృద్ధి ప్రాజెక్టులు : వీఎంఆర్డీఏ కమిషనర్**

సమావేశంలో భాగంగా వీఎంఆర్డీఏ పరిధిలో ఇప్పటికే నడుస్తున్న మిగతా 2లో

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్య ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశాఖ లోక్ సభ సభ్యులు కేక్ కట్ చేసారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ రాష్ట్ర ఎన్టీఆర్ సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో మిగతా 2లో

# దావోస్ నుంచి ఉత్తి చేతులతో తండ్రీ కొడుకులు..!

## రూ.కోట్లు వెచ్చించి వెళ్లి ఏం తెస్తున్నారో -లోకేష్ భజనలతోనే పర్యటన ముగిసింది -చంద్రబాబు రాష్ట్ర ఇమేజ్ దెబ్బ తీసారు :మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్**



పెట్టుబడులు తెస్తామని ఊరించి తండ్రీ కొడుకులిద్దరూ దావోస్ నుంచి ఉత్తి చేతులతో తిరిగి వస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం పబ్లిసిటీ కోసం దావోస్ పర్యటనను ఉపయోగించుకున్నారన్నారు. అక్కడ రాజకీయ ప్రసంగాలు.. విమర్శలు తప్పితే సాధించింది ఏమీ లేదన్నారు. అక్కడికి చేరుకున్న టీడీపీ భజన పరులంతా లోకేష్ భజనతో దావోస్ పర్యటన ముగిసిందన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఎన్ని వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. దావోస్‌లో సీఎం చంద్రబాబు రాష్ట్ర ఇమేజ్ ను దారుణంగా దెబ్బ తీశారని పేర్కొన్నారు. చంద్రబాబు లోకేష్ దావోస్ పర్యటన ఖర్చు పుల్, పెట్టు బడులు నిల్ అని వ్యాఖ్యానించారు. జిందాల్ కంపెనీ రాష్ట్రంలో పెట్టాల్సిన 3.5 లక్షల కోట్ల రూపాయలు పెట్టు బడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని, పలువురు పెట్టుబడిదారులను వేధింపులకు గురిచేశారని ఆరోపిం చారు. దావోస్ వెళ్లి రెడ్ బుక్ మిగతా 2లో

# చలిసింగం గిరిజనుల రహదారి కష్టాలకు చెక్

## త్వరలో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలంటూ పంచాయతీ రాజ్ ఈఈను ఆదేశించిన ఎమ్మెల్యే రాజు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్




**రావికమతం, జనవరి 23, మేజర్‌న్యూస్**

మండలంలో చీమలపాడు పంచాయతీ ఏజెన్సీ గ్రామం చలిసింగం గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి అడ్డంగా నిలిచిన అటవీశాఖ అభ్యంతరాలకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ గురువారం చెక్ పెట్టారు. మూడు కిలోమీటర్ల కాలి నడకన ఈ గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ గిరిజనుల హర్షధ్వానాల మధ్య తారు రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా నిలిచిన అటవీశాఖ అభ్యంతరాలను తొలగిస్తున్నట్టు ఎమ్మెల్యే రాజుతోపాటు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రకటించారు. వీలైనంత త్వరలో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఈఈ వీరమ్ నాయుడుకు సూచించారు. సుమారు 300 మంది నివసిస్తున్న ఈ గ్రామనికి కాలిబాట ద్వారా మాత్రమే చేరుకోవాల్సి ఉంది.. దీంతో అత్యవసర వైద్య చికిత్స, గర్భిణీల ప్రసవం, బాలింతలకు వైద్యం లకు డోలీలే శరణ్యం. ఇ కష్టాల నుంచి తమను కాపాడాలని గ్రామ గిరిజనులు గత కొంతకాలంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు వద్ద మొరపెట్టుకుంటున్నారు. గత ఏడాది జనవరిలో ఈ రహదారి నిర్మాణానికి రెండు కోట్ల 65 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. టెండర్ కూడా పూర్తయింది. ఈ రోడ్డు అటవీ ప్రాంతంలో ఉన్నందున అటవీశాఖ అధికారులు రోడ్డు నిర్మాణానికి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ అభ్యంతరాలు తొలగించి రోడ్డు నిర్మాణనికి సహకరించాలని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు గత 6 నెలలుగా జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. గ్రామస్తులు కూడా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమ గోడు వెళ్ళచ్చుకున్నారు. వీటన్నిటికీ స్పందించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా అటవీశాఖ అధికారి శామ్యూల్ తో చర్చించా రు. మానవతా దృక్పథంతో గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అటవీ శాఖ అభ్యంతరాలను పక్కనపెట్టి రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేస్తున్నట్టు కలెక్టర్ చలి సింగం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో. ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ సామ్యూల్ నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ. తాసిల్దార్ బి.వెంకటరమణ. చోడవరం జనసేన ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, చీమలపాడు సర్పంచ్ వంజరి గంగరాజు, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, ఎస్సై ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారుల్లో సమన్వయం అవసరం

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల




**అనకాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల భాగంగా గురువారం అనకాపల్లి స్థానిక రింగ్ రోడ్డు కూడలి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మరియు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది రహదారి భద్రత ప్రచారానికి సంబంధించి "శ్రద్ధవహించండి" అనే నినాదంతో జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రహదారుల ప్రమాదల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచెయ్యాలని. రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిమితికి మించి వేగం, మద్యంసేవించి వాహనం నడపడం వల్ల, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో మిగతా 2లో

# పల్లెపండుగ పనులను త్వరగా పూర్తి చేయాలి

## ఉపాధిహామీ పనులపై కలెక్టర్ అంబేద్కర్ సమీక్ష

**విజయనగరం బ్యూరో, జనవరి 23, మేజర్‌న్యూస్**

పల్లె పండుగ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మొదటివిడత గోకులాల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పనులపై తమ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓలు, ఎపిఎంలు, పిఆర్ ఏఈలకు పలు ఆదేశాలను జారీ చేశారు.

**పల్లె పండుగ పనులు**

పల్లె పండుగ కార్యక్రమం క్రింద జిల్లాలో 2042 సిసి రోడ్ల పనులను మంజూరు చేయగా, వీటిలో ఇప్పటివరకు 1969 రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు 965 పనులు పూర్తయ్యాయని, 315 పనులు ప్రగతిలో ఉన్నాయని, వీటిని వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేజ్ అప్‌డేషన్ క్రింద జరుగుతున్న 597 పనులను పదిరోజుల్లో పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ క్రింద రూ.288 కోట్లతో వివిధ పనులను మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులన్నీ మార్చి నెలాఖరులోగా శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు సుమారు రూ.52 కోట్లు విలువైన బిల్లులను అప్‌లోడ్ చేయడం మిగతా 2లో



# శంబర జాతరకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం/మక్కువ, జనవరి 23, మేజర్‌న్యూస్**

శంబర జాతరకు ఏర్పాట్లు పక్కాగా, వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జనవరి 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే శంబర పోలమాంబ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగ. జిల్లా కలెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అడుగు పకడ్బందీగా వేయాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని, అవసరమగు పైప్ లైన్లు ముందుగా వేసి నిరంతర సరఫరా ఉండాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లు కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూ లైన్ లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన అన్నారు. చిల్లర దుకాణాలు ఏర్పాటుకు కొన్ని స్థలాలు గుర్తించి అచ్చట ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నడక దారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు మిగతా 2లో

# శంబర జాతరకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండరాదని ఆయన ఆదేశించారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూలైన్లు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీసులు బందోబస్తు, కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు నిర్వహణ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆదేశించారు. జాతర చూసేందుకు ప్రజలు ఎక్కే ఏనుగు కొండ వద్ద ప్రాణాలను రక్షించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి,పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగ పనులను త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని, మిగిలిన వాటిని కూడా వెంటవెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పని పూర్తయిన ఒక్క బిల్లు కూడా పెండింగ్ ఉండటానికి వీల్లేదని అన్నారు. మరో వారం రోజుల్లో బిల్లులన్నీ మంజూరవుతాయని చెప్పారు.

**గోకులాల నిర్మాణం:**

మొదటి విడత 996 గోకులాలను మంజూరు చేయగా, 994 గ్రౌండింగ్ అయ్యాయని, వీటిలో 431 పూర్తయ్యాయని చెప్పారు. ఐదు రోజుల్లో మిగిలినవాటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వీటిని పూర్తి చేయించే బాధ్యత డ్వామా ఎపీఓలదేనని స్పష్టం చేశారు. రైతుల దగ్గరకు వెళ్లి, వారిని చైతన్యపరిచి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఫిబ్రవరి మొదటి వారంలో రెండో విడత క్రింద సుమారు 1000 గోకులాల నిర్మాణాన్ని ప్రారంభించాలని చెప్పారు. గోకులాలకు సంబంధించి సుమారు రూ.2కోట్ల విలువైన బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఇకనుంచీ క్షేత్రస్థాయిలో పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తామని చెప్పారు.

**ప్రహరీగోడల నిర్మాణం**

ఉపాధిహామీ పథకం క్రింద రూ.12.5 లక్షలతో 153 పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణాన్ని మంజూరు చేశామని చెప్పారు. ఇప్పటివరకు వరకు ఒక్కటి కూడా గ్రౌండింగ్ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాటికి అన్నిటినీ గ్రౌండింగ్ చేసి, మార్చినాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండింగ్ చేయకపోతే పనులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఉపాధి వేతనదారులకు పని కల్పన విషయంలో ఇప్పటివరకు లక్షా, 69వేల పనిదినాలను కల్పించడం జరిగిందని, ఇంకా మార్చి నాటికి 77 లక్షల పనిదినాలను కల్పించాల్సి ఉంటుందని, ఆ మేరకు లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి ఎస్.శారదాదేవి, పంచాయితీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారుల్లో సమన్వయం అవసరం

(మొదటి పేజీ తరువాయి)

చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమని, ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. స్కూల్స్ మరియు కాలేజ్ విద్యార్థులకు వాహన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వారి ప్రాణాలకు ప్రమాదమనే అంశంపై అవగాహన పెంచాలన్నరు. ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి , జాతీయ రహదారులు పై వాహనాలు నడిపే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జి. మనోహర్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు, పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్‌లో బ్లాస్టింగ్ మెటీరియల్..!

(మొదటి పేజీ తరువాయి)

దాడులు లేదా రెగ్యులర్ చెకప్ లు చేసే సమయంలో క్వారీలలో లైసెన్స్ బ్లాస్టర్స్ ఉన్నారా? లేరా? బ్లాస్టింగ్ విధానాలను పరిశీలిస్తున్నారా? 90 శాతం క్వారీలలో బ్లాస్టింగ్ లు జరుగుతున్నాయి. అనధికార క్వారీలలో బ్లాస్టింగ్ లు జరుగుతుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నట్లు ? పోలీస్ అధికారులు చిత్తశుద్ధితో ఈ బ్లాస్టింగ్ బాగోతంపై దృష్టి సారిస్తే అక్రమ మైనింగ్ కు చెక్ పడినట్లే.

**చట్టానికి లోబడి బ్లాస్టింగ్ మెటీరియల్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపడతాం :అనకాపల్లి ఎస్డీఎస్పీ శ్రావణి**



క్వారీలలో బ్లాస్టింగ్‌లకు సంభందించి ఇటీవల మేము పలు క్వారీలను పరిశీలించాము. ప్రధానంగా క్వారీలలో బ్లాస్టింగ్ మెటీరియల్ సరఫరా చేసే సరఫరాదారులు లైసెన్సులను కలిగి, అన్ని అనుమతులు పొంది సరఫరా చేయాల్సి ఉంది. అలాగే సరఫరా చేసే సమయంలో సదరు క్వారీ లీజు అనుమతులను కలిగి ఉన్న క్వారీలకే మాత్రమే సరఫరా చేయాలి. ఏ ఏ క్వారీలకు లీజులు ఉన్నావో మైన్స్ అధికారుల వద్ద సమాచారం తీసుకొని సరఫరాదారులు చట్టానికి, ప్రభుత్వ ఆదేశాలకు లోబడి బ్లాస్టింగ్ మెటీరియల్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపడతాం.

# పర్యాటక రంగంలో మోడల్ సిటీగా విశాఖ



(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి మెట్రోపా లిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ పీపీటీ ద్వారా వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పీపీపీ విధానంలో పలు ప్రాజెక్టులు చేపట్టనున్నామని పేర్కొన్నారు. కైలాసగిరిపై నేచర్ కాటేజెస్, బీచ్ వ్యూ కేఫ్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఫైవ్ స్టార్ మోడల్ లో ఆధునిక వసతులతో కూడిన కన్వెన్షన్ సెంటర్, రుషికొండ వద్ద హేబిటేట్ సెంటర్, మధురవాడలో అర్బన్ ఎంటర్ టైన్మెంట్ జోన్, మెడికల్ టూరిజం కాన్సెప్ట్లో భాగంగా అనకాపల్లిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విజయనగరంలో అధునాతనమైన వసతులు, హంగులతో కూడిన కన్వెన్షన్ సెంటర్, కాపులుప్పాడలో నేచురల్ హిస్టరీ పార్కు, మ్యూజియం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జాతీయ, అంతర్జాతీయ సమా వేశాల నిర్వహణ, బహుళ ప్రయోజనాల దృష్ట్యా సుమారు 15 నుంచి 20 ఎకరాల విస్తీర్ణంలో ఐదు వేల మందికి సరిపడా ఉండేలా అతిపెద్ద మల్టీ మోడల్ కన్వెన్సన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొం దించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. కొండ ప్రాంతాల్లో ఎకో టూరిజం రిసార్టులు, తాటి పూడి, గంభీరం లాంటి ప్రాంతాల్లో బోట్ క్లబ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అలాగే బహుల ప్రయోజనాలు, బహుళ మార్కెటింగ్ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని మెగా అమ్యూజ్మెంట్ పార్కును నెలకొల్పేందుకు యోచిస్తున్నట్లు కమిషనర్ విశ్వనాథన్ పేర్కొన్నారు. పోర్టు, అటవీ, జీసీసీ, ఇతర విభాగాల ఆధ్వర్యంలో వివిధ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు ఆయా శాఖల ఉన్నతాధికారులు ఎండీకి వివరించారు. క్రూయిజ్ టూరిజంలో భాగంగా టెర్మినల్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పోర్టు అధికారులు తెలిపారు. జీసీసీ ఎండీ కల్పనాకుమారి మాట్లాడుతూ జీసీసీ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి బ్రాండింగ్ కల్పిస్తామని, టూరిజంలో భాగంగా ఉత్పత్తులను అన్ని రకాల హోటళ్లు, రిసార్టులకు పంపించే విధంగా ఒప్పందాలు చేసుకుంటామని చెప్పారు. అరకు కాఫీకి మరింత గుర్తింపు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని, అరకు ప్రాంతంలోని కాఫీ తోటల్లో ఎక్స్ పీరియన్స్ సెంటర్ నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జూ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని, విదేశాల్లో మాదిరిగా ఆధునిక హంగులు కల్పిస్తామని క్యూరేటర్ మంగమ్మ చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర టూరిజం అధికారులు, పోర్టు, జీసీసీ, టౌరిజం కౌన్సిల్ ప్రతినిధులు, జిల్లా టూరిజం అధికారిణి జ్ఞానవేణి, డీవీఎం జగదీష్, ప్రయివేటు సంస్థల నిర్వాహకులు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దావోస్ నుంచి ఉత్తి చేతులతో తండ్రీ కొడుకులు..!

(మొదటి పేజీ తరువాయి)

గురించి మాట్లాడు తుంటే పెట్టుబడులు ఎవరు పెడతారని ఆక్షేపించారు. బల్క్ డ్రగ్ పార్క్ వైఎస్ఆర్సీపీ హయాంలో వచ్చిందని, ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన హైడ్రోజన్ గ్రీన్ హబ్ వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రానికి వచ్చిందని గుర్తు చేశారు. కూటమి సర్కార్ చెప్పిన ఒక హామీ గానీ, ఒక స్కీం కూడా అమలు చేయలేని దుస్థితిలో ఉన్నారని దుయ్యబట్టారు. నమ్మే వాళ్ళు ఉంటే బిల్ గేట్స్...నేను కలసి ఒకే చోట చదువు కున్నామని చంద్రబాబు చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన పరిస్తితి లేదన్నారు. కేవలం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడానికి మాత్రమే దావొస్ వెళ్లారని, రాష్ట్రానికి పెట్టుబడులు తేవడానికి కాదంటూ ఆరోపించారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పాదయాత్ర తో టిడిపి పార్టీ ను విజయం దిశగా తీసుకువెళ్ళిన ఘనత లోకేష్ కే దక్కుతుందని అన్నారు.మంత్రి లోకేష్ కు విశాఖ టిడిపి నాయకులు, కార్యకర్తలు, కేడర్ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విశాఖ కు పరిశ్రమలు తీసుకు వస్తున్న యువ నాయకుడు లోకేష్ అని కొనియాడారు కష్ట కాలం లో పార్టీ నీ నడిపిన లోకేష్ కు టిడిపి అభిమానులు రుణపడి ఉంటారు. ప్రజల కోసం రాష్ట్రం అంతటా నడిచి కష్టాలు తెలుసుకున్న నాయకుడు లోకేష్. రాష్ట్రం కోసం వైసిపి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొని కోటి మంది సభ్యులను చేర్పించారని అన్నారు. రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ మాట్లాడుతూ లోకేష్ జన్మ దిన వేడుకలు జరుపుకోవటం సంతోషంగా ఉందని అన్నారు. రక్తదానం చేస్తున్న యువత కు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు పార్టీ కోసం ఎంత కష్టపడి నడిపరో, అంతకు మించి పార్టీ ఎదుగుదల కు లోకేష్ కృషి చాలా ఉందని చెప్పారు. 15 ఏళ్లు కష్టంతో సొంతంగా ఎదిగిన నాయకుడు లోకేష్ అని అన్నారు సుకుమారం గా బ్రతికే అవకాశం ఉన్నా కూడా ప్రజలు కోసం యువగళం నిర్వహించారు అని అన్నారు మంగళగిరి లో అధిక మెజార్టీ తో గెలిచి యువత కు ఆదర్శం గా నిలిచారు.రాబోయే రోజుల్లో టిడిపి కి ఆశ కిరణం లోకేష్ అని పేర్కొన్నారు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ లోకేష్ బాబు కు జన్మ దిన శుభాకాంక్షలు.యువగళం తో యువత లో చైతన్యం తీసుకు వచ్చిన నాయకుడు, ఇంత పెద్ద ఎత్తున్న అభిమానులు కార్యకర్తలు రావటం చాలా సంతొషం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, అక్కరమాని విజయ నిర్మల, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, ముక్కా శ్రావణి టిడిపి నాయకులు రాజమండ్రి నారాయణ, వెల్లంకి శ్రీ భరత్, లోడగల కృష్ణ, వి ఎస్ ఎన్ మూర్తి యాదవ్, గొంప కృష్ణ, వానపల్లి గాయత్రీ ఫణి కుమారి , ఎర్నాగుల జగదీష్, మజ్జిత్రినాథరావు, ఈతలపాక సుజాత, కోయిలాడ వెంకటేష్, దాసన సత్యనారాయణ , విల్లూరి చక్రవర్తి, అక్కిరెడ్డి జగదీష్,బుచ్చా రామ్ రెడ్డి పొడుగు కుమార్, కోట నరేష్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, జిల్లా తెలుగు అధ్యక్షుడు వలిశెట్టి తాతాజీ, కేదారి లక్ష్మి, జిల్లా బీసీ సెల్ చైర్మన్ తమ్మిన విజయ్ కుమార్, గొర్లె అప్పారావు, సనపల కీర్తి, సనపల వరప్రసాద్, కుట్టా కార్తిక్, జఫ్ రూల్లా, సారిపల్లి మహేష్, మైలపల్లి శ్రీనివాసరావు, వానపల్లి సత్య, బుచ్చరామిరెడ్డి, కోరాడ చిన్న, గణగల్లా సత్య, తోట శ్రీదేవి,పీవీ లక్ష్మి శివ ప్రసాద్,దువ్వాడ లక్ష్మి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు లోకేష్

## 33వ వార్డులో చీరలు...దుప్పట్లు పంపిణీ



**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్ :**

యువగళం పాదయాత్రతో నారా లోకేష్ ప్రజలతో మమేకమై తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా పేర్గాంచారని విశాఖ టిడిపి పార్లమెంటురీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ,జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జ్ తిరుమల దేవి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటీ,మానవ అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను 33 వ వార్డులో గురువారం చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాజరైన కార్యకర్తలు,అభిమానుల కేరింతల మధ్య కేక్ కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పేద మహిళలకు, వృద్ధులకు చీరలు,దుప్పట్లు,పళ్ళు పంపిణీ చేసారు.అనంతరం విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ దేశంలో కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి మంత్రిగా హామీలను నెరవేరుస్తున్న గొప్పయువ నాయకుడు లోకేష్ అని ప్రశంసించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సందడి చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, లీగల్ సెల్ అధికార ప్రతినిధి డి వి ఎస్కే వరప్రసాద్, వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భీశెట్టి శ్రీనివాసరావు, సభ్యులు సరగడం నర్సింగరావు, సూరిశెట్టి శంకర్రావు, కోరుబిల్లి ఆదిబాబు, కే అప్పలాచారి, శరగడం కన్నారావు, అప్పారావు, సింగంపల్లి మాధవి,పొట్నూరి మీనాక్షి ,లంక దుర్గ తదితర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలకు చేరిన నేక్ బృందం

## అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్న ఎమ్మెల్యే గొండు



**శ్రీకాకుళం టౌన్, జనవరి 23, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ కాలేజ్)ను నేషనల్అక్రిడేషన్ కమిటీ (నేక్) బృందం గురువారం ప రి శీ లి ం చి ం ది . బెంగళూరుకు చెందిన నేక్ కమిటీ సభ్యులు కళాశాలలోని వివిధ విభాగాలను, కళాశాల మైదానాన్ని, భవనాలను పరిశీలించారు. ఎంతో ప్రతిష్ట ఉన్న ఆర్ట్స్ కళాశాల అభివృద్ధి చెందాలంటే మరికొన్ని అదనపు భవనాలు కేటాయించాలని, ఆధునిక సదుపాయాలకు అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ కమిటీ సభ్యులకు సూచించారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. ఆర్ట్స్ కళాశాల నాటి నుంచి నేటివరకు అభివృద్ధి చెందిన తీరుతెన్నులను తన హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ నేక్ బృందానికి వివరించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ హనుమంతు లజపతిరాయ్, రిటైర్డ్ జెడ్పి సీఈవో, విద్యావేత్త సురంగి మోహన్రావు, రిటైర్డ్ సెట్ సీఈవో వి.వి.ఎన్.మూర్తి, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధి తంగి మురళీ పాల్గొన్నారు.

# నేరాల నిరోధానికి పోలీసులు...ఆటో డ్రైవర్ల మధ్య సమన్వయం

**విశాఖలో ఆటో రూపు రేఖలు మార్చేస్తాం..! -డ్రైవర్లందరికీ విడతల వారీగా శిక్షణ -ఆటో రంగులు కూడా చూడచక్కగా చేస్తాం :నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చీ**



**విశాఖపట్నం, జనవరి 21, మేజర్‌న్యూస్ :**

విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్టు నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి అన్నారు. నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో ఆటో డ్రైవర్ల 3వ బ్యాచ్ శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, రోడ్డు ప్రమాదాలు తగ్గించుటకు చేపట్టవలసిన చర్యలను, ప్రయాణికుల పట్ల ఆటో సోదరుల నైతిక ప్రవర్తన, సమర్థవంతమైన డ్రైవింగ్ చేయడంలో గల మెలుకువలను, వాహన నిర్వహణ, ఇన్సూరెన్స్ పాలసీ యొక్క ఆవశ్యకతను, ఆటో డ్రైవర్ల జీవనోపాధి కోసం పొదుపు ప్రాముఖ్యత, ఆటో డ్రైవర్లు చేయు సాధారణ ఉల్లంఘనలు,ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను హాస్పిటల్ కు షిఫ్ట్ చేసే విధానాన్ని, ఇటీవల సిసి ఫుటేజ్ లో నమోదైన ప్రమాద దృశ్యాలు మొదలగు అన్ని విషయాలను శిక్షణలో బోధించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పాఠశాల పిల్లలను రవాణా చేసే సమయంలో ఓవర్ లోడింగ్ నిరోధించడం కోసం, ఇతర నేరాలను నిరోధించడం , గుర్తించడం కోసం, పోలీసు, ఆటో డ్రైవర్ల మధ్య మంచి సంబంధాలను నెలకొల్పాలనే ఉద్దేశంతో, నగరంలోని సుమారు 4500 మంది ఆటో డ్రైవర్లను 16 బ్యాచ్ లుగా విభజించి, ప్రతీరోజు సుమారు 250 మంది ఆటో డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఆటో డ్రైవర్లందరూ ఖచ్చితముగా యూనిఫాం ధరించాలని, అది మీకు కూడా గర్వంగా ఉండి, గుర్తింపు తెస్తుందని,ఆటో డ్రైవర్లందరికి ఫోటో ఐడి కార్డులు ఇవ్వడం జరుగుతుందనీ అందరూ వాటిని కూడా ధరించాలని, ఆటో మీద కూడా మీ వివరాలు కనిపించే విధముగా ఉండాలనీ, దేశంలో ఎక్కడా లేని విధంగా నగర ఆటోలకు నగర పర్యాటక ప్రదేశాలు (కైలాసగిరి, ఆర్.కే బీచ్, ఎర్రమట్టి దిబ్బలు, లైట్ హౌస్ కనిపించే విధముగా పెయింటింగ్ వేయించాలనే ఆలోచనలో ఉన్నామని అది మీ రెవెన్యూ పెరిగేందుకు కూడా ఉపయోగ పడుతుందనీ, మీకందరికీ సమ్మతమేనా అని అడిగారు. త్వరలో మన ఆటో మన వైజాగ్ అనే వినూత్న కార్యక్రమం ప్రారంభించబోతున్నామన్నారు. ప్రతీ ఆటోను దాతల సహాయంతో అందముగా పెయింటింగ్ చేయిస్తామని , అందులో భాగముగా త్వరలో పై మూడు 01) యూనిఫాం, 02) ఫోటో ఐడి కార్డులు, 03) పెయింటింగ్ తగు కార్యాచరణ తో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం లో విశాఖ సేఫ్టీ కౌన్సిల్ అండ్ ట్రైనింగ్ మరియు డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ సి. బాల సతీష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బుచ్చి బాబు, ఇన్సూరెన్స్ అడ్వైజర్ సన్ని పాత్రుడు, ట్రాఫిక్ ఏడీసీపీ, ఏసీపీ, సీఐలు, సుమారు 250 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు



**విజయనగరం, జనవరి 23, మేజర్‌న్యూస్**

చీపురుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు గుర్ల మండలం, పాలవలస గ్రామంలో తెలుగు దేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తల ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మానవ అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆయన కృషి ఫలితంగా రాష్ట్ర అభివృద్ధి కళ్ళముంద కదలాడుతుందని కొనియాడుతూ, లోకేష్ నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి విషయంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంటుందని, భవిష్యత్తు ఆంధ్ర ప్రదేశ్ లోకేష్‌బాబుదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చండక సూర్యనారాయణ, లుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు గేదెల అప్పలనాయుడు, వల్లూరు బంగారనాయుడు, వల్లూరు భాస్కరరావు, సుంకరి ఉపేంద్ర, గడిగెడ్డ సాగునీటి సంఘం సభ్యులు వల్లూరు పైడితల్లి నాయుడు, సుంకరి సత్యం నాయుడు, కోట లక్ష్మణ్ నాయుడు, వల్లూరు రాము, వల్లూరు గోవింద సంచానా అప్పలనాయుడు పోట్నూరు అప్పలనాయుడు పొట్నూరు లక్ష్మణరావు, గేదెల రామునాయుడు, సుంకరి శ్రీనివాస్, సుంకరి లక్ష్మణ, సుంకరి రమణ, సుంకరి రాంబాబు, సుంకరి భీముడు గేదెల సత్యం, సుంకరి రామమూర్తి, పొట్నూరు లక్ష్మణరావు, సంచాన అప్పలనాయుడు చల్ల పైడినాయుడు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై ఈశ్వర్ ఆర్ట్స్ సేవలు ప్రశంసనీయం

**శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్**

**శ్రీకాకుళం, జనవరి 23, మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణకు ఈశ్వర్ ఆర్ట్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. గురువారం శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయం సమావేశ మందిరంలోఈశ్వర్ ఆర్ట్స్ డిజిటల్ 25వ వార్షికోత్సవ సందర్భంగా ఈశ్వర్ ఆర్ట్స్ నిర్వాహకులు ఎస్ ఈశ్వర్ తల్లి సొడవరం హేమలత జ్ఞాపకార్థం విద్యార్థులకు పర్యావరణం పై చిత్రలేఖనం పోటీలు, వ్యాసరచన, పాటలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు, ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఈశ్వర్ ఆర్ట్స్ 25 మా వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని ఈశ్వర్ తన తల్లి ఆశీస్సులతో ఏటా పర్యావరణ పరిరక్షణ కోసం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, కాలుష్య రహితమైన పర్యావరణహితమైన క్లాత్ బ్యానర్లను ఈశ్వర్ ఆర్ట్స్ ద్వారా నేటికీ అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈశ్వర్ ఆర్ట్స్ పర్యావరణ పరిరక్షణ కోసం పిల్లలలో చైతన్యం రగిలించేందుకు వినూత్న కార్యక్రమాల్లో నిర్వహించడం అందులో భాగంగా చిత్రలేఖనం , వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, వస్త్రంపై నామ ఫలకం వ్రాయటం వంటి ఎన్నో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయకమని ,ఈశ్వర్ ఆర్ట్స్ ను అభినందిస్తూ ఈశ్వర్ ఆర్ట్స్ నిర్వాహకులు ఎస్ ఈశ్వరుని ఎమ్మెల్యే శంకర్ శాలువాతో అభినందించారు. చిత్రలేఖనంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, నగర ప్రముఖులు, ఈశ్వర్ ఆర్ట్స్ నిర్వహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

2024/యుఎల్‌సి ఎన్‌ఓసి - 3578
Sl.No. 90/2024/JA/ULC Dt. 16/01/2025

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ మారెడ్డి సింగారెడ్డి, తండ్రి: కొండరెడ్డి (లేటు), గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 48 | 71/2డి2 | 289 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

### జిల్లెళ్ళమూడి అమ్మ సేవా సమితి ఆశీస్సులు లతో

# రోగులకు నిత్య అన్న దాన ప్రసాదాన్ని అందిస్తున్న విశ్రాంతి ఉద్యోగులు







పార్వతీపురం, జనవరి 23, మేజర్ న్యూస్

పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో ప్రతి రోజు నిరు పేదలకు రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. రోజుకు సుమారు 100 నుండి 150భోజనాలు లను ఉచితంగా అందిస్తూన్నారు. ఈ కార్యక్రమం ఆగష్టు 6 వ తేదీ 2021 సంవత్సరం ప్రారంభించారు. మాతృశ్రీ ఒరియాంటల్ కళాశాల జిల్లెల మూడి 50 సంవత్సరం లు కావచ్చిన సందర్భంగా నేటికీ 1,264 రోజు అన్నదాన కార్యక్రమం చేపట్టమని విశ్రాంతి ఉద్యోగులు తెలిపారు. వీరు జిల్లా ప్రభుత్వఆసుపత్రి లో రోగులకు, పేసెంట్ బంధువులకు,పేసెంట్ తో వచ్చినవారికి, గిరిజనులకు,డయాలసిస్ పేషంట్లతో వచ్చిన వారికి, గర్భిణీ స్త్రీలను తీసుకు వచ్చిన వారికి నిరుపేదలకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. సేవలు సేసే వీరు అందరు విశ్రాంతి ఉద్యోగులు 65నుంచి 75 సంవత్స రాల వయస్సు గలవారు .ప్రతిరోజూ సేవకు వచ్చింది నిరుపేదలు, రోగులు, గర్భిణీలు తదితరులు లకు అన్న ప్రసాదాన్ని అందిస్తారు. "నీకున్నది తృప్తి గా తిని ఇతరులకు ఆదరంగా పెట్టుకో అమ్మ సూక్తి "ఈ కార్యక్రమం లో సేవలు అందజేసిన వారు అధ్యక్షులు గంటేడ సోమేశ్వర రావు,ఉపాధ్యక్షులు బి. శ్రీరామమూర్తి, కార్య దర్శి. గంటేడ చిన్నం నాయుడు, కోశాధికారి , బడే శ్రీరాములు. డివి నాయుడు, చిన్నం నాయుడు,సర్వేశ్వర రావు, అప్పలరాజు,జి, దాలి నాయుడు గంగు నాయుడు మరియు అమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్ధంలో ఘనంగా నారా లోకేష్ జన్మదినోత్సవం



నెల్లిమర్ల, జనవరి 23, మేజర్ న్యూస్:

రామతీర్థంలో టిడిపి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, విశాఖ నార్త్ టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో రామతీర్థం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు సమక్షంలో భారీ కేక్ ని కట్ చేశారు. అనంతరం అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆలయానికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నాయకులు బొంతు వెంకట రమణ, తాడ్డి సత్యనారాయణ, చందక చిన్నంనాయుడు, నల్లం శ్రీనువాసరావు, దంతులూరి అజయ్ బాబు, కోటపాటి తిరుపతి రావు, అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సన్ ఇన్స్టిట్యూట్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలి ఉదయ్..



మర్రిపాలెం, మేజర్ న్యూస్:

సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ మేనేజ్మెంట్ చైర్మన్ అయిన శ్రీకాంత్ జస్టి కు, నీలి ఉదయ్ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలి ఉదయ్ సాగర్ నగర్ లో గల సన్ సినోరా బీచ్ క్యాంపస్ నందు చైర్మన్ శ్రీకాంత్ నుకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### పశువైద్య శిబిరాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పశువైద్య శిబిరమును ప్రారంభిం చిన కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు....**

**వాలుపోస్టర్లు ఆవిష్కరించిన సర్పం చ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావు తదితరులు**

**పశువైద్య శిబిరంలో పాల్గొన్న బొత్స అప్పలనాయుడు, మిరియాల సింహాచలంనాయుడు....**

గరుగుబిల్లి, జనవరి 23, మేజర్ న్యూస్:



ఉచిత పశు వైద్య శిబిరాల ను రైతులు సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో మండల పశుసం వర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిర మును మధుసూదనరావుతో పాటు, గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావులు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా పశు వైద్య శిబిరమును ప్రారంభించిన అనంతరం మధుసూదనరావు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించడం జరుగు తుందన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుత రావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈమేరకు రైతులు తమ పశువులకు తనిఖీలు నిర్వ హించాలని తెలిపారు.పశు వైద్య సిబ్బంది మంత్రబుడ్డి శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ మండ లంలో ఈనెల 31వతేదీ వరకు ఉచిత పశు వైద్య శిబిరాలను ఆయా గ్రామాల్లో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఉచిత పశు వైద్య శిబి రాలను రైతులు వినియోగించుకో వాలని కోరారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఆలుగుల వెంకటి, బొత్స అప్పలనాయుడు, మిరియాల సింహాచలంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు**

**లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమం**

**పాల్గొన్న అక్కేన మధు,పురుషోత్తం నాయుడు, తవిటినాయుడు, రాంబాబు...**





గరుగుబిల్లి, జనవరి23, మేజర్ న్యూస్:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,యువగలం రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు గురు వారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు మరియు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేశారు. అదే విధంగా శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులకు అన్నసమారాధన కార్య క్రమమును నిర్వహించారు. అనం తరం జరిగిన సమావేశంలో మధు సూదనరావు మాట్లాడుతూ నిస్వా ర్థంగా ప్రజలకు సేవ చేస్తున్న మంత్రి వర్యులు నారా లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్త మునాయుడు, మరడాన తవిటి నాయుడు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సంతోష పురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాం బాబు), వల్లరిగుడబ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు, కుడి కాలువ నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి పూర్ణచంద్ర రావు, యడ్ల శ్రీనువాసరావు, నల్ల తిరుపతినాయుడు, అల్లు అప్పల నాయుడు,బోను సత్యనారాయణ మాస్టారు, ఎంపీటీసీ ప్రతినిధి యామల శ్రీనివాసరావు, జాగాన తిరుపతిరావు (ముద్దు), కండేన బలరామునాయుడు, అంబటి రామకృష్ణ, నగిరెడ్డి సింహాచలం, తంగుడు ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన గొలుగొండ నాయకులు



మేజర్ న్యూస్, గొలుగొండ

భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన ద్వారపురెడ్డి పరమేశ్వరరావుకు గొలుగొండ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చందక గౌరినాయుడు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరీనాయుడు మాట్లాడుతూ గత ఎన్నికలలో అనకాపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ గెలుపునకు ఆయన ఎంతగానో కృషి చేశారని,అదే విధంగా అనకాపల్లి జిల్లాలో పార్టీని బలోపేతం చేశారని అన్నారు.అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షునిగా మరలా ఆయనే ఎన్నికవ్వడం జిల్లాలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పల్లా రమణయాదవ్, చిక్కిరెడ్డి రాందాస్, యక్కల నాగేశ్వరరావు, నెల్లూరి సాంబశివ, అంకంరెడ్డి దుర్గాప్రసాద్, ఉప్పాటి శేషుకుమార్, నైదాన సాయిరాం,వనుముల అర్జబాబు, అంకంరెడ్డి లోవరాజు,గాడి నాగమణి, బొడ్డు చిన్నమ్మలు, సబ్బవరపు ధారబాబు, బోలెం అప్పలనాయుడు( జమీలు ) పాల్గొన్నారు.

### కణపాకలో తాసిల్దార్ కార్యాలయం, 3వ పట్టణ పోలీస్ స్టేషన్ నిర్మాణం

# స్థల పరిశీలన చేసిన కలెక్టర్, ఎస్పి



విజయనగరం బ్యూరో, జనవరి 23, మేజర్ న్యూస్ :

స్థానిక కణపాకలో అర్బన్ తాసిల్దార్ కార్యాలయం, 3వ పట్టణ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్పి వకుల్ జిందాల్ గురువారం స్థల పరిశీలన చేశారు. ఇక్కడ సర్వే నెంబరు 15/1 లో సుమారు ఎకరా స్థలాన్ని ఈ భవనాల నిర్మాణం కోసం పరిశీలించారు. తాసిల్దార్ కూర్మనాథరావును అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ స్థలాన్ని రెండు భాగాలుగా చేసి, సగం తాసిల్దార్ కార్యాలయానికి, మిగిలిన సగం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించాలని ఆదేశించారు. వీరివెంట రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రీడింగ్ తీసిన పదిహేను రోజుల్లో బిల్లులు చెల్లించాలి

**సకాలంలో బిల్లులు చెల్లిస్తే అపరాద రుసుం ఉండదు**

**విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీను వాసనాయుడు వెల్లడి...**

**మొబైల్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించాలి**

గరుగుబిల్లి,జనవరి 23, మేజర్ న్యూస్:



విద్యుత్తు సిబ్బంది రీడింగ్ తీసిన 15 రోజుల్లో వినియోగదా రులు విద్యుత్ బిల్లులు చెల్లిస్తే ఎటువంటి అపరాధ రుసుం ఉండదని మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు. మండల కేంద్రములోని విద్యుత్ శాఖ కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యుత్తు బిల్లు ఇచ్చిన 15 రోజుల తరువాత నుండి అద నపు చార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధముగా ప్రతి నెల నెలాఖరులోగా వినియోగ దారులు విద్యుత్ బిల్లులు చెల్లించా ల్సి ఉందని ఏఈ శ్రీనివాసనాయుడు తెలిపారు. నెలాఖరు నాటికి బిల్లులు చెల్లించిన యెడల ఇళ్ళు, దుకాణా లకు సంబంధించిన విద్యుత్తు కనెక్షన్ లను ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా తొలగించడం జరుగు తుందన్నారు. ఈవిషయమును వినియోగదారులు గమనించాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ విని యోగదారులు మొబైల్ యాప్ ద్వారా బిల్లులు చెల్లించాలని పేర్కొ న్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లిం చేందుకు ప్రత్యేక యాప్ ను అందు బాటులోకి తీసుకురావడం జరిగింద న్నారు. విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్తు బిల్లులపై ఉన్న క్యూఆర్ కోడ్ ను ఫోన్ పే లేదా గూగుల్ పే ,పేటీఎం ,క్రెడిట్, డెబిట్ కార్డు ,నెట్ బ్యాంకింగ్, ద్వారా విద్యు త్ బిల్లులను నేరుగా చెల్లించవచ్చు న్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ రూపొందిం చిన ప్రత్యేక ద్వారా వినియోగదారు లు చెల్లిస్తున్న బిల్లులకు ఎటువంటి అదనపు చార్జీలు ఉండవని ఏఈ శ్రీనివాసనాయుడు వెల్లడించారు.

### తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునఃనిర్మాణం కోసం

## విరాళాలు సేకరించిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి.

**విరివిగా విరాళాలు అందజేసి దాతృత్వం చాటుకోండి.**



గుమ్మలక్ష్మీపురం. జనవరి 23, (మేజర్ న్యూస్).

గరుగుబిల్లి మండలంలో ఉన్న చిన తిరుపతి గా పేరుగాంచిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునఃనిర్మాణం కోసం గురువారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. భక్తులు ప్రజలు దాతృత్వం కలిగి ఉన్న యావన్మంది శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం విరవిగా విరాళాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



డుంబ్రిగుడ, జనవరి 23, మేజర్ న్యూస్:-

మండలంలోని ఖంద్రూం ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు కే సంజీవరావు ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం ఏనలేని పోరాటం సాగించారాన్నారు. అటువంటి మహానుభావుడిని ఆదర్శంగా తీసుకుని ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ బాలకృష్ణ, నిరంజన్ ,తులసీదాస్ ,శ్యాంసుందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలుష్యం నియంత్రణ చేయాలని ఆందోళన



డుంబ్రిగుడ, 23 మేజర్ న్యూస్:-

మండల కేంద్రం డుంబ్రిగుడ, కించుమండ మధ్యలో గల కొత్త వలసలో ఏర్పడుతున్న కాలుష్యాన్ని నియంత్రణ చేయాలని స్థానిక గిరిజన సంఘ ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు గురువారం రోడ్డు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ కొత్తవలస గ్రామంలో హైవే రోడ్డు నిర్మాణం చేపడుతుండడంతో వాహనాల రాకపోకలతో దుమ్ము,దులి ఏర్పడుతుందన్నారు. దీనివల్ల స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దుమ్ము ధూళి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని పలుమార్లు సంబంధిత హైవే అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి దుమ్ము, దూలి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి సచివాలయానికి నూతన నామ ఫలకం ఏర్పాటు




విజయనగరం కార్పోరేషన్, జనవరి 23, మేజర్ న్యూస్:

నగరంలో ఉన్న ప్రతి సచివాలయానికి నూతన నామ పలకాన్ని ఏర్పాటు చేసేందుకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య నిర్ణయించారు. ఈ మేరకు నూతనంగా రూపొందించిన నామ పలకాలను ఆయా సచివాలయాలకు చేరవేశారు. విజయనగరం ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచే విధంగా రూపొందించిన లోగోను ముద్రించి ఆయా సచివాలయాలకు నామ ఫలకాలను అమర్చుకున్నారు. దీంతో కొత్త శోభ సంతరించుకున్నట్లయింది. ఇదివరకు ఉన్న పాత నామఫలకాలను తొలగించి, ఆయా స్థానాలలో కొత్త నామ ఫలకాలను ఏర్పాటు చేస్తున్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు నివాళులు అర్పించిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్

విజయనగరం టౌన్, జనవరి 23, మేజర్ న్యూస్:



నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని విజయనగరం బాలాజి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ మహానీయుని చిత్రపటానికి జనసేన నాయకులు అవనాపు విక్రమ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అవనాపు విక్రమ్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరంలో సాయుధ పోరాటమే స్వతంత్ర సముర్జనకు శరణ్యమని నమ్మి అలుపెరుగని పోరాటం చేశారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఘనత సుభాష్ చంద్రబోస్ కే దక్కుతుందన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తల స్ఫూర్తితోనే గౌరవ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారని అన్నారు. జనసేన పార్టీలో పనిచేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, పార్టీ సిద్ధాంతాల మేరకు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పత్తిగిల్లి వెంకటరావు, మండల సాయి లోకేష్, ముని లక్ష్మణరావు, నేరుడుబిల్లి చిన్నారావు, సంపత్ ఖాదర్, విశ్వ, కె.ఈశ్వరరావు, కె.రాజు, వీర మహిళలు దుప్పాడ జ్యోతి, గంట్ల పుష్ప కుమారి, పీతల లక్ష్మి, కాటం అశ్విని, జన సైనికులు పాల్గొన్నారు.

# అధికార ముంటే..
# ఇలానే చేస్తారా.!



- అధికార పార్టీ అడ్డగోలు అనుమతులు. నామినేటెడ్ పోస్టుల్లా గోశాలలు పంపిణీ.!
- తప్పు మీద తప్పు చేస్తున్న అధికారులు..!
- కొన్ని తిరస్కారం. మరికొన్ని ఆమోదం.!
- మిన్నకుండిపోయిన ప్రతిపక్షం..!కారణాలు అనేకం.!
- వ్యవస్థలు నాశనమయ్యాయని భాదితులు గగ్గోలు.!
- ఆర్టీఐ తో వెలుగు చూడనున్న మరిన్ని నిజాలు.!

**మెరకముడిదాం జనవరి 23 మేజర్ న్యూస్**

ఆధికారమంటే ఇదేరా! అంటున్న టీడీపి నేతలు. వైసిపి పాలనలో వారు మూడాకులు తింటే! మేమిప్పుడు ఆరాకులు తింటున్నాం మా మూతులు వాసన చూడండి అన్నట్లు టిడిపి నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. మాతో మీరు పోటీకి రాగలరా! అన్న రీతిలో మండల అదికార తెలుగు దేశం నాయకులు పథకాలు అమలు లో నిభందనలు ఉల్లంఘించి మరీ దూకుడు గా వెళుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ను గాలికి వదిలేసి అడ్డగోలుగా గోశాలలు మంజూరు లో నామినేటెడ్ పదవులు పంచి పెట్టినట్లు గోశాలలు పంచిపెడుతున్నారని బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి.అధికారుల వద్దకు వచ్చిన 71 దరఖాస్తుల్లో ఇప్పటి వరకూ దాదాపు 30 వరకూ రిజక్టు కావడమే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఉన్న 42 లో ఇప్పటి వరకూ రెండే, రెండు గ్రౌండ్ అయినట్లు తెలుస్తోంది. మిగిలిన 40 దరఖాస్తులో కూడా పూర్తి సమాచారం లేదనే తెలుస్తోంది. అధికార పార్టీ తప్పులు చేస్తున్నారని చెప్పడానికి ఉదాహారణ ఇంతకన్నా ఏముంటుంది. దరఖాస్తు దారునికి ఏ అనుమతులు లేకున్నా, వాడు మావాడు, వీడు మావాడు,అంటూ దరఖాస్తులు.71 మందికి రికమండేషన్ చేసిసి ఆధికారుల వద్దకు పంపించేసారు. దీంతో అదికారులు డోలాయ మానం లో పడ్డారు. " మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు అధికారులు, టిడిపి నాయుకులు తీరుతో లబో, దిబో అంటున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం పై టిడిపి నాయకులు కొందరు ప్రశ్నిస్తే, అధికార పార్టీ అధినాయుకులు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వెరసి మండలంలో ఎన్నడూ లేనంతగా అక్రమాలు, అవినీతి జరుగుతోందన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఆదికార పార్టీ అడ్డుగోలు అక్రమాలు కళ్ళకు కట్టినట్టు కనపడినా! వైసిపి నేతలు నోరు మదపడం లేదు. దీనికి కారణం కూడా ఉంది. వైసీపీ నాయకులకు కూడా నాలుగు పంచాయితీల లో ఈ గోశాలలు ఇచ్చారనే ఆరోపణలూ ఉన్నాయి. పరిస్థితి ఇలానే ఉంటే రాబోయే రోజుల్లో పథకాలును అదికార పార్టీ వారు నిభందనలు కు విరుద్దంగా, పధకాలును నామినేటెడ్ పదవులు లా పంచేసుకున్నా

## భాదితులు ఆవేదన.!

ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని మండల ప్రజానీకం గగ్గోలు పెడుతోంది. ఆర్టీఐ దరఖాస్తు తోనేడో రేపో మరిన్ని నిజాలు వెలుగుచూసే అవకాశముంది.

**గోశాలలు అవినీతికి ఆధారాలివిగో !**

మండలానికి మొత్తం 72 గోశాలలు మంజూరయ్యాయి. వీటి మంజూరుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను పెట్టింది. ఈ పథకంలో గోశాల పొందాలంటే ముఖ్యంగా నాలుగు డాక్యుమెంట్లు ఉండాలి. 1. లబ్ధిదారుని సంతం తో కూడిన దరఖాస్తు 2. సర్వేయర్, విఆర్ఓ లాండ్ పోజిషన్ సర్టిఫికెట్ 3. వెటర్నరీ అసిస్టెంట్ సంతకం తో కూడిన పారం 4. పంచాయితీ కార్యదర్శి, పంచాయితీ సర్పంచ్ సంతకాలు చేసి గ్రామ పంచాయితీ ఆమోదం తెలిపిన తీర్మానం. ఇందులో ఏ ఒక్కటి లేకపోయినా, గోశాల మంజూరు ఇవ్వకూడదు. ఇదిలా ఉండగా వెటర్నరీ డాక్టరు వద్దకు మంజూరు కొరకు వచ్చిన 71 దరఖాస్తులు లో కొందరికి ఆవులు లేవు. మరి కొందరికి పంచాయితీ తీర్మాణాలే లేవు. ఇంకొందరికి పొజిషన్ సర్టిఫికెట్లు లేవని సమాచారం. అయినా అదికార పార్టీ ఒత్తిడితో మెరకముడిదాం పశు వైద్యాధికారిణి డాక్టర్ హైమావతి మంజూరుకు రిమార్కులతో కూడిన సిఫార్సును ఉపాధి హామీ కార్యాలయం కు పంపించేసినట్లు సమాచారం. అయితే నిభందనలు కు విరుద్ధంగా ఉన్నాయని సుమారు 30 మంది దరఖాస్తులను వెనక్కి పంపినట్లు అత్యంత విశ్వసనీయ సమాచార మేరకు తెలుస్తోంది. మెరకముడిదాం పశువైద్యాధికారిని ఈ అవినీతిపై ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.యదేచ్ఛగా! అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని అర్హత గల లబ్దిదారులు గగ్గోలు పెట్టినా! మా రూటే సెపరేటు అన్నట్లు ఇటు అదికార పార్టీ నాయకులు, అటు అధికారులు వ్యవహరించడం పై చేసేది లేక మండల ప్రజానీకం ఓటుతో బుద్ధి చెప్పడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నట్లు అధికార పార్టీలోని ఆరు పంచాయితీలకు చెందిన టిడిపి నాయకులు మేజర్ న్యూస్ కి తన మనస్సులో మాటను వెలిబుచ్చారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ఈ అవినీతి ఆరోపణలు పై జిల్లా అధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.




## మహిళలు శతశాతం అక్షరాస్యత సాధించాలి

**నెల్లిమర్ల, జనవరి 23, మేజర్ న్యూస్:**

మహిళలు శతశాతం అక్షరాస్యత సాధించాలని ఎంపీడీఓ కె రామకృష్ణ రాజు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు విఓఎలు, వాలంటీర్ టీచర్లకి గురువారం ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైనప్పుడే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని చెప్పారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. వెలుగు ఏపీఎం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిసోర్సపర్సన్ గా తిరుమలరెడ్డి శ్రీనివాస్ వ్యవహరించారు.

## న్యాయం చేయాలని బాధితుల ఆందోళన.



**డుంబ్రిగుడ, జనవరి 23 మేజర్ న్యూస్:-**

మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల భవనం నిర్మాణంకు భూములు ఇచ్చిన బాదిత గిరిజనులు న్యాయం చేయాలని కోరుతూ గురువారం నిర్మాణం చేపడుతున్న పాఠశాల భవనం ఎదుట కంచెను వేసి నిరసన ఆందోళన చేపట్టారు. ఉపాధి కల్పిస్తామని చెప్పడం బట్టి సాగు చేసుకుంటున్న భూములను దానం చేశామన్నారు. అయితే ఇప్పటికి మాకు ఎటువంటి ఉద్యోగం పాఠశాలలో కల్పించలేదని, భూములు దానం చేసిన బాధ్యత గిరిజనుడు డాంబు కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమకు ఉపాధి కల్పించి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉద్భృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం....

### వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు...



**నర్సీపట్నం జనవరి 23 మేజర్ న్యూస్:**

మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్‌లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ పాలక వర్గ సభ్యుడు నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, లోకేష్ నాయకత్వాన్ని మరింత బలపర్చుకోవాలని, చంద్రబాబు ఆశయాలను నారా లోకేష్ సహకారంతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. గత ప్రభుత్వం ఐదు రోడ్ల వినాయక ఆలయాన్ని దేవాదాయశాఖలో విలీనం చేసి అభివృద్ధిని నిలిపివేసిందని ఆరోపించారు. విశాఖపట్నంలోని సంపత్ వినాయక ఆలయాన్ని కూడా వైసీపీ నాయకుడు విజయసాయిరెడ్డి కమిటీ మార్పుచేర్పులు చేసి, దేవాదాయశాఖలో కలిపారని చెప్పారు. చంద్రబాబు ఈ విషయం తెలుసుకుని కమిటీని మార్చారని వివరించారు. నర్సిరెడ్డి కష్టానికి గుర్తింపుగా టీటీడీ సభ్యునిగా నియమించారని, నర్సిరెడ్డి అయ్యన్న విజయానికి కృషి చేసిన విషయం గుర్తు చేశారు. టీటీడీ సభ్యుడు నర్సిరెడ్డి నారా లోకేష్ జన్మదినం నర్సీపట్నంలో ఘనంగా జరపడం ఆనందంగా ఉందని, భవిష్యత్‌లో లోకేష్ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ తరహా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, డబ్బిరు శ్రీకాంత్ టిడిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపుతాం

**ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెడతాం. ప్రజలు సమస్యలును నిర్భయంగా ఎనీ టైం చెప్పుకోవచ్చు. నర్సీపట్నం నూతన డీఎస్పీ శ్రీనివాసరావు**





**నర్సీపట్నం జనవరి 23 మేజర్ న్యూస్ :**

గురువారం నర్సీపట్నం డీఎస్పీగా పి. శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ కి చెందిన శ్రీనివాసరావు నర్సీపట్నం లో ప్రాక్టికల్ ట్రైనింగ్ పూర్తి చేసి మొట్టమొదటి ఉద్యోగం కేడీపేట పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్గ బాధ్యతలు స్వీకరించి తదుపరి 15 సంవత్సరాలు విశాఖపట్నం రూరల్ జిల్లాలో పనిచేశారు ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీగా విధులు నిర్వహించారు 2017లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ లో సమర్థవంతంగా ఇంటిలిజెన్సీ డిఎస్పీగా పనిచేశారు ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్ మీద మంచి అవగాహన ఉందని మంచి పోలీసింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తానని ప్రజలందరూ నిర్భయంగా తమ సమస్యను నేరుగా చెప్పుకోవడానికి ఎనీ టైం అవకాశం కల్పిస్తున్నామని ఆయన అన్నారు. డివిజన్ పరిధిలో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు హోమ్ మినిస్టర్ అనిత ఉన్న డివిజన్ కనుక మరింత బాధ్యతతో పని చేస్తానని ప్రజలకు డ్రగ్స్ సైబర్ క్రైమ్ ట్రాఫిక్ . డ్రగ్స్ కారణంగా విద్యార్థిని విద్యార్థులు చెడిపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. గంజాయి రవాణా ఏ ప్రాంతంలో జరుగుతుందో ఏ రూట్లో రవాణా జరుగుతాదో పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లాండ్ ఆర్డర్ కు విఘాతం కలిగించే వారిపై దృష్టి పెడతామని అన్నారు. డ్రగ్స్ కారణంగా జరిగే అనర్థాలపై ప్రజల్లో, యువతలో చైతన్యం తీసుకువస్తామని చెప్పారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను డ్రగ్స్ను స్మగ్లింగ్ చేసే వారిని కట్టడి చేస్తామని తెలిపారు. తనకు నర్సీపట్నం ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. కృష్ణదేవిపేట, నర్సీపట్నం పోలీస్టేషన్లో తాను పని చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతిభద్రతలపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతామని అన్నారు. నేరాల నియంత్రణలో ప్రజల సహకారం కూడా అవసరమని డీఎస్పీ చెప్పారు. డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, టౌన్ సిఐ గోవిందరావు, నక్కపల్లి సిఐ కుమారస్వామి, నాతవరం ఎస్సై భీమరాజు. కోటవట్ల ఎస్సై రమేష్. గోల్కొండ ఎస్సై తారకేశ్వరరావు. నర్సీపట్నం ఎస్సై ఉమా మహేశ్వరరావు డివిజన్ పరిధిలోని ఎస్సైలు కలిసి అభినందనలు తెలియజేశారు.

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**నర్సీపట్నం జనవరి 23 మేజర్ న్యూస్:**




ఐటీ మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా నర్సీపట్నం గౌరవ స్పీకర్ అయ్యన్న పత్రుడు నివాసంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ బాబు గారు పాల్గొన్నారు. జాతీయ పార్టీలకు లేని స్థాయిలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేయించి, టీడీపీని ముందువరుసలో నిలిపిన ఘనత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ గారిదే. ఆయన పోరాట పటిమను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, పడిన చోట నుంచి లేచి నిలబడాలని ఆయన జీవన యాత్ర స్ఫూర్తి కలిగించిందని నాయకులు పేర్కొన్నారు. ఓడిన మంగళగిరిలోనే తిరిగి పోటీచేసి, అధిక మెజారిటీతో గెలిచిన ప్రత్యేకత ఆయనకే చెల్లింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి, ఎన్నో ఇబ్బందులు ఎదురైనా పూర్తి చేసిన ఘనత ఆయనది. 2014 మహానాడులో "పార్టీ కార్యకర్తలే నా కుటుంబం" అని మాటిచ్చిన లోకేష్ గారు, దేశంలో ఎక్కడాలేని విధంగా కార్యకర్తలందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. ఇన్సూరెన్స్ పరిహారాన్ని రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచి, కార్యకర్తల కోసం అంకితభావంతో పనిచేశారు. కోవిడ్ సమయంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా అర్ధరాత్రి సమయంలో స్పందించి, సహాయం అందించిన వారిలో లోకేష్ గారు ముందువరుసలో ఉన్నారు. అలాగే, రాష్ట్రంలో ఎక్కడ జరిగినా ఏ ఘటననైనా నిరంతరం పర్యవేక్షించి, కార్యకర్తలకు అండగా నిలిచారు. పరిచయం లేని నియోజకవర్గం నుంచి పోటీ చేసి అధిక మెజారిటీతో గెలవడం ఆయన ప్రత్యేకత. జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలు స్వచ్ఛందంగా నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలో భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొని, లోకేష్ గారికి తమ ఆశీర్వాదాలు తెలిపారు.




## ప్రతి రైతు తమ పశువులను వైద్య శిబిరానికి తీసుకువచ్చి వైద్య సేవలు చేయించుకోవాలి

**గుమ్మలక్ష్మీపురం : జనవరి 23, (మేజర్ న్యూస్).**



పంచాయతీలో ఉన్న రైతులు తమ పశువులను ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చే వైద్యం చేయించుకోవాలని సర్పంచ్ బోత్తాడ గౌరీ శంకర్రావు కోరారు. గుమ్మ లక్ష్మీపురంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్క రైతు తమ పశువులను శిబిరానికి తీసుకువచ్చి వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం పశువులకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి పి. లక్ష్మణరావు, వైస్ ఎంపిపి శేఖర్, ఉప సర్పంచ్ కిషోర్ తదితరులు ఉన్నారు.

## పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్య చంద్ర**



**నర్సీపట్నం జనవరి 23 మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. గురువారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పశు పోషకులకు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడంతో పాటు పశు సంవర్ధక రంగాన్ని మరింత మెరుగుపరిచే క్రమంలో వివిధ నూతన పథకాలను ప్రవేశపెట్టి తోడ్పాటును అందిస్తుందన్నారు. అందులో భాగంగా గోకులం, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశు భీమా, రాయితీపై ఇన్పుట్స్ సరఫరా, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశుఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండి మార్పిడి పరిజ్ఞానం వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ ఎస్. శరణ్య 50 పశువులకు చికిత్స అందించారు. అనంతరం పాడి రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండవ డిస్ట్రిబ్యూషన్ అధ్యక్షులు లోకారపు కుల్లయ్యనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.




**పాయకరావుపేట,జనవరి 23,మేజర్ న్యూస్.**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఐ.టీ,విద్య మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాయకరావుపేట పట్టణంలో జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు మరియు పట్టణ మాజీ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నారా లోకేష్ కు పుట్టినరోజు శభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవవరపు ఆనంద్,తెదేపా యువ నాయకుడు గొల్లపల్లి నాగు,తలారి రాజా,భజంత్రీల శివ,గంటా థామస్,విశ్వనాదుని బాబ్జి,ఎల్లపు భద్రం, నారాయణ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# మండలంలో ఘనంగా లోకేష్ జన్మదిన సంబరాలు.

### విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు వృత్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 23 (మేజర్ న్యూస్).**

టిడిపి నాయకులు, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గుమ్మలక్ష్మీపురం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విద్యార్థులకు పుస్తకాలు, భద్రగిరి ఆసుపత్రిలో రోగులకు రొట్టెలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు దత్తి లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## ఈనెల 25న మండల సర్వసభ్య సమావేశం.

**గుమ్మలక్ష్మీపురం : జనవరి 23, (మేజర్ న్యూస్).**

ఈ నెల 25న గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయం లో ఉదయం 10గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సల్మాన్ రాజు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొవాలని ఆయన కోరారు.

## 2జి వినియోగదారుల బాధలు పట్టవా?

### బిఎస్ఎన్ఎల్ తీరుపై ఎంపీపీ బడుగు రమేష్ ఫైర్

**కొయ్యూరు : జనవరి 23, (మేజర్ న్యూస్).**





బిఎస్ఎన్ఎల్ అధికారులు హఠాత్తుగా ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ 2జి సేవలు నిలిపివేయడంపై సర్వత్ర వినియోగదారులలో నిరసన వ్యక్తం అవుతుంది. ఈ మేరకు కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు బిఎస్ఎన్ఎల్ అధికారుల తీరుపై విచారం వ్యక్తం చేశారు. ఏజెన్సీలో నిరుపేదలంతా తమ అవసరాలపై కీప్యాడ్ ఫోన్లను వినియోగిస్తూ, బిఎస్ఎన్ఎల్ 2జి సిమ్ లనే కొనుగోలు చేసుకుని వాడుకుంటున్నారన్నారు. వారికి ప్రస్తుతం 4జి 5జి సేవలు వినియోగించుకునేంత పరిజ్ఞానం, ఆర్థిక స్తోమత లేదన్నారు. హఠాత్తుగా పూజి సేవలు నిలిపియడంతో వారంతా సమాచార రాకపోకలు నిలిచిపోయి అవస్థ పడుతున్నారు అన్నారు. తాను ఇటీవల బిఎస్ఎన్ఎల్ జిఎం కు ఫోన్ చేయగా, 4జి సేవలతో పాటు, ఏజెన్సీలో 2జీ సేవలు కూడా కొనసాగిస్తామని చెప్పి, పది రోజుల వ్యవధిలో 2జి సేవలు పూర్తిగా నిలిపివేయడం విస్మయం కలిగిస్తోందన్నారు. అలాగే ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ సేవలు అరకొరగానే ఉన్నాయని, తరచూ సాంకేతిక లోపంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దీనిని అధికారులు సరిచేయాలని ఎంపీపీ కోరారు.

## ఘనంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కొయ్యూరు జనవరి 23 మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు మండలం కేంద్రంలో నారా లోకేష్ పుట్టినరోజు సింగవరం సాయిబాబా మందిరం లో ప్రత్యేక పూజలు చేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఇంకా ఉన్నత స్థాయి పదవులు పొందాలని తర్వాత కేక్ కట్ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,పాలు, బ్రెడ్,ఫ్రూట్స్ ఇవ్వడం జరిగింది. మర్రివాడ స్కూల్లో సుమారు 70 మంది పిల్లలకు బుక్స్ పెన్ను స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ గొలిసింగి సత్యనారాయణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, తెలుగు నాడు విద్యార్థి విభాగం అధ్యక్షులు పొటుకూరు సన్యాసిరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొరు పుల్లయ్య, వై వరహాలు బాబు, మాజీ సర్పంచులు సాలెపు సన్యాసిరావు, పలాల అబ్బారెడ్డి,మండల మహిళా కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, పొత్తూరుదేవుడు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లను అందజేసిన వీరేష్ చంద్ర దేవ్.



**గుమ్మలక్ష్మీపురం, జనవరి 23, (మేజర్ న్యూస్).**

పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరీచర్ల వీరేష్ చంద్ర దేవ్ సూచించారు. గురువారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,10 వ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకునే ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారూ. విద్యార్థులు బాగా చదివి పబ్లిక్ పరీక్షల లో మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీముడు, కురుపాం తెదేపా నాయకులు కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి లో మెగా రక్తదాన శిబిరం



**మునగపాక జనవరి 23 మేజర్ న్యూస్**

మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా శాఖ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, మరియు మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు ముఖ్య అతిథులుగా పాల్గొని దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది అనంతరం మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు గారి చేతుల మీదుగా కేక్ కట్ చేసి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నారా లోకేష్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొనటం ఎంతో సంతోషకరమని అలాగే యువత ముందుకు వచ్చి రక్తదానం చేయటం ద్వారా ఎంతోమంది ప్రాణాలకు భరోసాగా నిలబడుతున్నందుకు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తన అభినందనలు తెలియజేశారు, సుమారు 50 మంది యువకులు రక్తదానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయమ్మ వైస్ ఎంపీపీ చింతాడ దేవి,జె కె బ్రదర్స్,సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి నర్సింగరావు, పల్లి రాజు, మళ్ల వరహార నరసింగరావు, జెకె నాయుడు , వీర మహిళ సరోజిని, హై స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి మురళి నూకాలయ్య, మళ్ల కాళేశ్వరరావు, నాగులపల్లి లో ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజులు,తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీఓ భాస్కర రావు ఆధ్వర్యంలో వలంటీర్లకు శిక్షణ.!

### అక్షరాస్యత పెంపు దిశగా వాలంటీర్లు కృషి చేయాలి.!

### నాడు చిట్టి గురువులు! నేడు ఉల్లాస్! నాడూ,నేడూ అక్షరాస్యత దిశగా అడుగులు..?








**మెరకముడిదాం జనవరి 23 మేజర్ న్యూస్.**

నాడు చిట్టి గురువులు పేరిట, అప్పటి జిల్లా కలెక్టర్ సూర్య కుమారి, జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి.శ్రీనివాసరావులు చేపట్టిన అక్షరాస్యత కార్య క్రమం మంచి ఫలితాలనే ఇచ్చింది. నేడు ఉల్లాస్ ఆద్వర్యం లో చేపడుతున్న కార్యక్రమం కూడా నిరక్ష రాస్యులను, అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు ఉపయోగ పడుతుందని, నిరక్షరాస్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అప్పుడూ, ఇప్పుడూ అధికార్లు చేస్తున్న కృషి అభినందనీయం . ఉల్లాస్ చేపట్టిన మహిళా వాలంటీర్లు ఒక్క రోజు శిక్షణా కార్య క్రమంను వెలుగు కార్యా లయంలో గురువారం ఎంపీడీఓ గొర్లె. భాస్కర రావు ప్రారంభించారు. నిరక్షరాస్యులను, అక్షరాస్యులుగా శతశాతం తీర్చిదిద్దడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీడీఓ భాస్కర్ రావు అన్నారు. గురువారం మెరకముడిదాం మండల వెలుగు కార్యాలయంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉల్లాస్ స్వయం సంఘాలలోని మహిళా వాలంటీర్ల ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలో బడి మానేసిన అక్షరాలు మరిచిపోయి 15 ఏళ్లగా ప్రాథమిక విద్యకు దూరంగా ఉన్న 1830 మంది మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్దడానికి వాలంటీర్లు కృషి చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా లేదా అందుబాటులో ఉండే ప్రభుత్వ కార్యాలయ భవనాలలో గురువారం సాయంత్రం నుండి ప్రతిరోజు రెండు గంటల పాటు అక్షర బడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు నేటి అవసరాలకు అనుగుణంగా ఈ అక్షర బడి కార్య క్రమం లో సామాజిక, ఆర్థిక, డిజిటల్, న్యాయ, బ్యాంక్ అంశాలను బోధిస్తారని తెలిపారు. ఇందులో కుటుంబ వ్యవహారాలు, ఇరుగుపొరుగు ఆచార వ్యవహారాలు, పరిశు భ్రత, పచ్చదనం, ఆరోగ్యం, పిల్లల పెంపకం ,చట్టాలుపై అవగాహన డిజిటల్ సేవలు, అక్షరాస్యత అంశాలపై వలంటీర్లు పాఠాలు చెబుతారన్నారు. టాటా టెలీ సర్వీసెస్ ద్వారా యూట్యూబ్ లో బోధన సాగిస్తారని చెప్పారు. అనంతరం అభ్యాసకులకు బోధన పుస్తకములను ఎంపీడీవో, వెలుగు ఏపిఎం చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీయం ధనలక్ష్మి, స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ చుక్క శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**మునగపాక జనవరి 23 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం పురస్కరించుకొని స్థానిక శ్రీ గౌరీ పరమేశ్వర ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి, పూజల నిర్వహించారు,అనంతరం భారీ కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్స్ తినిపించారు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,కర్రీ సాయి కృష్ణ, పెంటకోట విజయ్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి లోకేష్ మన రాష్ట్ర అభివృద్ధికి, టిడిపి కార్యకర్తలు సంక్షేమానికి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, కల్పించడంలోనూ, లోకేష్ పాత్ర కీలకమైనది అన్నారు ఈ కార్యక్రమంలోదాడి ముసలి నాయుడు, దాడి శివ, ఆడారి జానకి, శరగడం జగన్,తదితరలు పాల్గొన్నారు

### పారిశ్రామిక రంగ అవకాశాలపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జనవరి 23, మేజర్ న్యూస్ :**



జిల్లాలో పారిశ్రామిక రంగ అవకాశాలు ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పర్యాటక, ఆతిథ్య రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలని పారిశ్రామిక రంగ ప్రతినిధులకు తెలిపారు. పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక, ఆతిథ్య రంగాల్ని సేవా రంగాలుగా పరిగణన చేస్తున్న నేపథ్యంలో పర్యాటక రంగంతో పాటు ఆతిథ్య రంగాలైన హోటళ్లు తదితర వాటిని ఏర్పాటుచేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేయడం, ఐటీని ప్రోత్సహించడం, ఆన్ లైన్ పరీక్షల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటుకు అవకాశాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నట్లు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మినరల్స్ కు కూడా జిల్లాలో ఎక్కువ అవకాశాలు ఉన్నందున, దాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. నిమ్మ గడ్డితో వస్తువుల తయారీ కేంద్రాల స్థాపనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పారిశ్రామిక విధానం క్రింద తయారి, సేవా రంగాలకు పెట్టుబడి రాయితీ, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ రాయితీ, భూమార్పిడి, జిఎస్టి, వడ్డీ రాయితీ తదితర అంశాల్లో ప్రభుత్వ రాయితీ కల్పిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, సహాయ సంచాలకులు పి.సీతారాము, రామకృష్ణ, ఐపిఓ కిరణ్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎన్.విజయ్ స్వరూప్, నాబార్డ్ ఏజీఎం దినేష్, జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి రామకృష్ణ, పారిశ్రామిక ప్రతినిధులు ఉదయభాను, శ్రీదేవి, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిలకపేటకు విద్యుత్ వెలుగులు

### ఏళ్ల తరబడి అందాకారంలో చిలకపేట వాసులు

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారి చొరవతో విద్యుత్ కాంతులు

### ఆనందంతో వంశీకృష్ణను సత్కరించిన నివాసులు





జీవీఎంసీ 39 వ వార్డు చిలకపేటలో గత కొన్ని ఏళ్లుగా చీకటి అలుముకుంది. గ్రామానికి చెందిన 21 కుటుంబాలు తమ ఇళ్లకు విద్యుత్ మీటర్లు లేక అందాకారంలో మగ్గిపోయారు. తమ సమస్య పరిష్కరించమని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు వేడుకున్నారు. ఏళ్ల తరబడి విద్యుత్ లేక చీకటిలో బ్రతుకుతున్న బాధితుల సమస్యకు వంశీకృష్ణ శ్రీనివాస్ విస్మయం చెందారు. అభివృద్ధి చెందిన మహానగరంలో విద్యుత్ మీటర్ లేకపోవడం ఏంటని ఆశ్చర్యపోయారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి విద్యుత్తు మీటర్లు లేని నివాసాలకు టెంపరరీ విద్యుత్ మీటర్లు వేయించారు. దీంతో బాధితుల్లో కళ్ళల్లో ఆనందం పొంగిపొర్లింది. చీకటి నుంచి వెలుగులు తెప్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పై కృతజ్ఞత భావం నిండిపోయింది. తమ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణకు దుస్సాలువాలతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్యను సొంత సమస్యగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది పడే ఎటువంటి సమస్య ఉన్నా సరే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటు వేసిన ప్రజలకు న్యాయం చేయడం నా కర్తవ్యమని చెప్పారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు......



**పద్మనాభం, జనవరి 23 : మేజర్ న్యూస్**

స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరములో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి విస్తరణ అధికారిని మీనా కుమారి మాట్లాడుతూ అహింసా వాదంతోనే స్వరాజ్యం చిందిస్తుందని నమ్మిన వ్యక్తి, స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. అహింస ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చిన మహానుభావుడు నేతాజీ అని తెలిపారు. ఆజాది హిందూ పౌజ్ పేరుతో స్వతంత్రంగా ఒక సాయుధ దళాన్ని ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున యువతను ఆకర్షించి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని తన వంతు పాత్ర పోషించారు. సుభాష్ చంద్రబోస్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండుసార్లు పని చేయగా, స్వాతంత్ర ఉద్యమాలలో 11 సార్లు పైగా జైలు శిక్ష అనుభవించారని తెలిపారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా మీనా కుమారి కోరారు. ఇదిలా ఉండగా కటక్ లో 1897, జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించారని, ఆయన మరణం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందని మీనా కుమారి గుర్తు చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ మానవ సేవా జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, తమటపు నాగమణి, ఉప్పాడ అప్పారావు, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, పాలూరి కృష్ణారావు, సిరిపురపు వెంకట్రావు, సారిక ఎర్నిబాబు, బర్ల కనక, మరగడ గౌరీ రెడ్డి, బంగారమ్మ, ఆదిలక్ష్మి, అధిక సంఖ్యలో నేతాజీ అభిమానులు పాల్గొన్నారు.

## శుక్రవారం జీవీఎంసీలో పట్టణ ప్రణాళిక విభాగంపై ఫిర్యాదులు స్వీకరణ

### -విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం జనవరి 23: మేజర్ న్యూస్

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం కు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరించడం జరుగుతుందని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ా%) కార్యక్రమం జివిఎంసి లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి అధికంగా ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులు వస్తున్నాయని ఇన్ చార్జ్ కమీషనరు తెలిపారు. కావున పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులను, వినతులను ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి పట్టణ ప్రణాళిక అధికారులు ప్రత్యేకంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వీకరిస్తారని కమీషనరు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్ చార్జ్ కమిషనర్ తెలియజేశారు.

## తిమ్మరాజుపేటలో నేతాజీ జయంతి వేడుకలు



మునగపాక జనవరి 23 మేజర్ న్యూస్

మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో నేతాజీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, లు మాట్లాడుతూ నేటి యువత నేతాజీ ఆశయాలకు అనుకూలంగా పనిచేయాలన్నారు,ఈ కార్యక్రమంలో ఆడారి నాగ సత్యనారాయణ, ఆర్ ఇ సి ఎస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా శంకర్ మాస్టారు, మల్ల ఉమా మహేష్, కాండ్రేగుల బాలు, ఆడారి రేణుక ప్రసాద్, మునగపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 10 వ వార్డు లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### బీసీ సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్



ఆరిలోవ, జనవరి 23, మేజర్ న్యూస్

జీవీఎంసీ,10 వ వార్డు రవీంద్ర నగర్ లో విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పార్లమెంటరీ పార్టీ బిసి సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్ నేతృత్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులందరూ కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు . ఈ కార్యక్రమం లో వార్డు ప్రధాన కార్యదర్శి కేతా సత్యనారాయణ పార్లమెంటరీ పార్టీ బిసి సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్ వార్డు సీనియర్ నాయకురాలు తులసి పార్వతి, మహిళా అధ్యక్షురాలు కిల్లంపల్లి రమణి, జిల్లా నాయకులు సీనియర్ నాయుకులు మాణిక్యలరావు, సత్యనారాయణ, కొండమ్మ, బుజ్జమ్మ, వరలక్ష్మి, రమ, సునీత, దుర్గ ,మనమ్మ ,సంధ్య, బుల్లెట్, రామచంద్రరావు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 38వ జాతీయ క్రీడలకు తుమ్మపాల క్రీడా మండలి క్రీడాకారుడు.



అనకాపల్లి, జనవరి 23, మేజర్ న్యూస్:

ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 14 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరుగు 38 వ జాతీయ క్రీడలలో ఖో ఖో విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు "తుమ్మపాల క్రీడా మండలి"కి చెందిన బర్నికాన కిరణ్ ఎంపికయ్యాడని క్రీడా మండలి అధ్యక్షులు పీలా వీరు నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు. కిరణ్ ఎంపిక పట్ల విశాఖ జిల్లా ఖో ఖో అసోషియేషన్ అధ్యక్షులు దాడి జయవీర్, కారదర్శి సీహెచ్ ఎల్ఎం శ్రీనువాసరావు, కర్రి అప్పారావు, కే ఎం నాయుడు, దాడి శ్యామ్ ప్రసాద్, కర్రీ మాధవరావు, కర్రి సూర్యనారయణ తదితరులు హర్షం వ్యక్తం చేసారు. త్వరలో పాల్గొనే జాతీయ క్రీడలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచి పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో నేతాజీ 128వ జయంతి.

అనకాపల్లి, జనవరి 23, మేజర్ న్యూస్:




నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని ఏఎంఏఎల్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముందుగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు పూలమాలను వేసి నివాళులర్పించారు. అలాగే సుభాష్ చంద్రబోస్ జీవిత విషయాలను ఆశయాలను, సిద్ధాంతాలను, విద్యార్థులకు వివరించి విద్యార్థులంతా వారి ఆశయాలను పాటిస్తూ ఈ దేశ ప్రగతికి మీ వంతు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్ కుమార్, ఎన్ సీ సీ ఆఫీసర్ ఏఎస్ఎన్ మూర్తి , ఎన్ ఎస్ ఎస్ యూనిట్-1 ఆఫీసర్ సూరిబాబు , యూనిట్ 2 ఆఫీసర్ బీఎంవీపీ నాయుడు, కళాశాల సూపరింటెండెంట్ పి అనురాధ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20లోగా పల్లె పండగ పనులు పూర్తికావాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టికరణ




పార్వతీపురం, జనవరి 23, మేజర్ న్యూస్ :

జిల్లాలో పల్లె పండగ కింద చేపట్టిన రహదారి పనులన్నీ ఫిబ్రవరి 20లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైతే అదనపు పనివారిని ఏర్పాటుచేసుకొని, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రహదారులు లేని గ్రామాలు ఉన్నాయని, అటువంటి వాటికి రహదారులు నిర్మించడం అదృష్టంగా భావించాలని అన్నారు. మీ కుటుంబంలో స్వంత పనులు ఏ విధంగా త్వరితగతిన పూర్తి చేస్తారో అంతే శ్రద్ధతో రహదారి పనులను పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ శాఖ, ఐటీడిఏ, పిఐయు ఇంజినీర్లకు కలెక్టర్ హితవు పలికారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ కింద చేపడుతున్న పల్లె పండగ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండగలో మంజూరు చేసిన పనులన్నీ వచ్చే నెల 20వ తేదీలోగా పూర్తిచేయాల్సి ఉన్నప్పటికీ, ఇంతవరకు ప్రగతి కనిపించక పోవడం పట్ల కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు 32 శాతం పనులకు మాత్రమే ప్రారంభించారని, మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పల్లె పండగ పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, దీనిపై జిల్లాల వారీగా ర్యాంకులు ఉంటాయని అన్నారు. కావున ఇంజినీర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి అప్పగించిన లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. ప్రతీ రోజూ ప్రగతి ఉండాలని, రోజు వారీ ప్రగతి వివరాలను తమకు సమర్పించాలని అన్నారు. అదేవిధంగా పల్లె పండగ కింద చేపట్టిన బీటీ, సీసీ రోడ్లలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నాణ్యత లోపం ఉంటే చెల్లింపులు జరగబోవని కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నందు అప్ లోడ్ చేయాలని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి వి.వి.నగేష్ బాబు, పీఆర్, ఐటీడిఏ, పిఐయు ఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

## జువైనల్ హోమ్‌కు నిరసన సెగ...

### సిబ్బంది వేధిస్తున్నారంటూ బాలికల ఆందోళన
### బాలికల విచారణకు హెూంమంత్రి అనిత ఆదేశం




ఆరిలోవ, జనవరి23, మేజర్ న్యూస్

విశాఖలోని చినగదిలి తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రత్యేక బాలికల వసతి గృహంలో బాలికలు ఆందోళనకు దిగారు. కొందరుర బాలికలు హెూమ్ నుండి విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన నిరసన ఉద్యమం నిలుపుదల కాలేదు. గత నాలుగు రోజులుగా హెూమ్ లో నాలుగు గోడల మధ్య ప్రారంభించిన నిరసన గురువారం నాటికి పతాక స్థాయికి చేరుకుంది. హెూమ్ లో ఉన్న కొందరు బాలికలు గేటు బయటకు వచ్చి రహదారిపై తిష్ట వేసి తమను హెూం నుండి విడుదల చేయాలని నినాదాలు చేశారు. నిరసన చేపట్టే వారిని హెూమ్ నిర్వాహకులు మానసిక రోగులుగా చిత్రీకరించి మత్తుమందులిచ్చి ఆరోగ్యాలు పాడు చేస్తున్నారని పత్రికల ముందు బాలికలు ఆరోపించారు. బాలికలను హెూమ్ లోపల కి తీసుకురావడానికి నిర్వాహకులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలంలో ఉన్నప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాలేదు.తమను హెూమ్ నుండి వదిలిపెడితే తప్ప కదిలేది లేదని బాలికలు పట్టుపట్టారు. పరిస్థితి విషమించడంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిప్యూటీ కలెక్టర్ జయ దేవి, ఎమ్మెల్సీ కళ్యాణి, నేషనల్ ఫెడరేషన్ ఇండియన్ వుమన్ రాష్ట్ర అధ్యక్షురాలు విమల, ఇతర సభ్యులు, ఏఐవైఎఫ్ నాయకులు హెూంకి చేరుకొని బాలికలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు ఎం ఆర్ ఎల్ రాధా, నలుగురు సభ్యులతో పాటు బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యుడు గుండు సీతారాం లను ఎమ్మెల్సీ కళ్యాణి, ప్రజాసంఘాల ప్రతినిధులు బాలికల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే న్యాయం చేయాలని కోరారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జే సి





పార్వతీపురం, జనవరి 23, మేజర్ న్యూస్ :

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ . శోభిత గురువారం పరిశీలించారు. వీవీఐపిలకు, కళాకారులకు, ప్రేక్షకులు వీక్షించేందుకు ఏర్పాటు చేయనున్న గ్యాలరీల వివరాలను అడిగితెలుసుకున్నారు. జాతీయ పతాకం ఆవిష్కరణ స్థూపం, సభా వేదిక , సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన వేదిక, తదితర పనులు ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. వివిధ శాఖలు నిర్వహించనున్న స్టాల్స్ కు కేటాయించిన స్థలాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను పక్కాగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ఐటిడిఏ పిఓ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై. సన్యాసినాయుడు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లోచర్ల రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. తిరుపతి నాయుడు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రాజులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



కె.కోటపాడు, జనవరి 23: (మేజర్ న్యూస్)

తెలుగుదేశంపార్టీలో యువ కార్యకర్తలకు మంచి గుర్తింపు, గౌరవం ఇచ్చేలా విద్యాశాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ చర్యలు చేపడుతున్నారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలో మేజర్ పంచాయతీ చౌడువాడ గ్రామంలో సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. కూటమి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చౌడువాడ పిహెచ్చి కేంద్రంలో లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా రోగులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. చౌడువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్ అధ్యక్షతన లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, పీవీ జి కుమార్, మండలంలో ఉన్న కూటమి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



విజయనగరం టౌన్ , జనవరి 23, మేజర్ న్యూస్ :

టిడిపి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా విజయనగరం టిడిపి కార్యాలయం అశోక్ బంగ్లా లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, అదితి విజయలక్ష్మి గజపతిరాజు చెల్లి పూసపాటి విద్యావతి దేవి రక్తం రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన టిడిపి పోలిట్బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన ప్రారంభించారు . ఈ సందర్భంగా 41 కేజీల కేక్ ను డెఫ్ %ఒ% ధం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. డెఫ్ %ఒ% ధం స్కూల్ కి 168000 విరాళం అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్, రెడ్ క్రాస్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్లు, ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్లు రక్తం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, టౌన్, మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## వయోజనుల్లో శత శాతం అక్షరాస్యత సాధించాలి

చీపురుపల్లి, జనవరి 23 మేజర్ న్యూస్:



నిరక్షరాస్యులైన వయోజనుల్లో శతశాతం అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఇంచార్జి ఎంపిడిఓ ఇప్పలవలస సురేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వయోజన విద్య వాలంటీర్లు శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. మండలం లో వున్న నిరక్షరాస్యులును శత శాతం అక్షరాస్యులుగా చేసి దేశంలో నిరాక్షరాస్యత లేకుండా చేయడం లో వాలెంటీర్స్ బాధ్యత కీలకమైనదన్నారు. మండలంలో 183 మందికి శిక్షణ ఇవ్వచ్చారు. 15 సంవత్సరాలు దాటిన చదువురాని వయోజనులను ప్రతీ వాలెంటీర్ కి 10 మంది చొప్పున అక్షరాస్యులును చేసే బాధ్యత అప్పగించారు. మార్చి 2025 లోగా అప్పగించిన వయోజనులకు తర్ఫీదు ఇచ్చి అక్షరాస్యులుగా చేయాలని సురేష్ కోరారు. శిక్షణలో ఎంఇఓ ఎం బూసి నాయుడు, ఏ పి ఎం ఎన్ అప్పల నాయుడు, ఆర్పి రౌతు రాము, ఉపాధ్యాయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు



పార్వతీపురం, జనవరి 23, మేజర్ న్యూస్ :

పార్వతీపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచన మేరకు నియోజకవర్గ కేంద్రంలో ముందుగా కేక్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధ ఆశ్రమంలోని వారికి పండ్లు పంపిణీ చేశారు. బైపాస్ రోడ్ లోని శిరిడి సాయి మందిరంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్న మంత్రి లోకేష్ మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు నాడే కానిస్టేబుల్ అభ్యర్థి శ్రావణ్ మృతి

ఆరిలోవ, జనవరి 23, మేజర్ న్యూస్



విశాఖ కైలాసగిరి సమీపంలో ఉన్న ఏఆర్ గ్రౌండ్స్ లో జరుగుతున్న కానిస్టేబుల్స్ ఎంపిక ప్రక్రియలో గురువారం ఉదయం అపశృతి చోటుచేసుకుంది. 1,600 మీటర్ల రన్నింగ్ అనంతరం సొమ్మసిల్లి పడిపోయిన కేవీ.శ్రవణ్ కుమార్ ను నిర్వాహక సిబ్బంది ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పుట్టినరోజు నాడే శ్రవణ్ కుమార్ మృతి చెందటం పట్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోలీస్ అవుతాడానుకుంటే అందరాని దూరాలకు వెళ్లిపోయాడని విలపిస్తున్నారు.

# బ్యాంకింగ్ వ్యవస్థ, డిపాజిట్ ఖాతాలపై అవగాహన కార్యక్రమం



అనందపురం జనవరి 23 మేజర్ న్యూస్

గురువారం ఆనందపురం వివేకానంద జూనియర్ కాలేజ్ నందు జరిగిన రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథి విశాఖపట్నం ఎల్.డి.ఎం, ఎం.శ్రీనివాస్ పాల్గొని ప్రతి ఒక్క వ్యక్తికి కూడా బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి అని అదేవిధంగా నగదు రైతు లావాదేవీలు వినియోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా "ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్‌లో చేర్చబడాలి, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి, బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలి మరియు బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలి" అని అన్నారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అధ్వర్యములో, ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణ లో నిర్వహించ డమైనది. ఈ కార్యక్రమంలో ఆనందపురం ఎస్. ఐ. పి.శివ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "సైబర్ క్రైమ్స్ కి గురి కాకుండా ప్రతి విద్యార్థి జాగ్రత్తగా ఉండాలి అని తెలియచేసారు. ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్లు ఎస్. హరి ఎస్.బాలకృష్ణ గారు ,వివేకానంద జూనియర్ కళాశాల డైరెక్టర్ బి ఈశ్వర్ రావు మరియు కరస్పాండెంట్ టి.పైడి నాయుడు ట్రైనర్లు ఎస్. హేమంత్ ఎస్.రామ్ కి ఈ క్రింద విషయాలపై అవగాహన కల్పించారు. డిపాజిటర్ అభద్రత తొలగింపు,బ్యాంక్ వైపు మొదటి అడుగు , డిపోజిట్ మరియు డిపాజిట్ ఖాతాలు గురుంచి బ్యాంక్ ఖాతా తెరవడం మరియు లావాదేవీలు నిర్వహించడం,డిపాజిట్ ఖాతాలు తో అదనపు ప్రయోజనాలు, పిర్యాదులు పరిష్కార వ్యవస్థ, భారత దేశము లో చెల్లింపు మరియు పరిష్కార వ్యవస్థ గురుంచి వయోవృద్ధులు కు బ్యాంకింగ్ సౌకర్యం, రిజర్వ్ బ్యాంక్ ఇటీవలే కలిపించిన సదుపాయాలు గురుంచి అవగాహన కల్పించారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్



ఆరిలోవ, జనవరి 23, మేజర్ న్యూస్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . సంజయ్ గాంధీ కాలనీ లో సాయి బాబా ఆలయం లో నారా లోకేష్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో తాతకి తగ్గ మనవడి గా తండ్రిని మించిన తనయుడిగా మరిన్ని ఉన్నతి పదవులు అధిరోహించాలని ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం కేక్ కట్ చేసి వార్డు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, 49 వ బూత్ ఇంచార్జి ఒమ్మి రాజు, చీపురుపల్లి ఈశ్వరరావు, కందుల దుర్గ, చాగంటి లక్ష్మి, అనిల్, మోహిని, బట్టనా రాంబాబు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు 8- 3 గంటల మధ్య విద్యుత్తు కు అంతరాయం.!

మెరకముడిదాం జనవరి 23 మేజర్ న్యూస్.



గర్భాం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో కొత్త బ్రేకర్ అరేంజ్మెంట్ తో పాటు సబ్ స్టేషన్ మెయింటినెన్స్ పనులు చేపడుతున్న కారణంగా గర్భాం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాను ఉదయం 8 గంటలు నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.త్రినాధ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రమణలు ఏ.ఈ దివాకర్ పత్రికా ప్రకటనలో తెలియ జేసారు.శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేసే గ్రామాలు వివరాలు ఇలా ఉన్నాయి. గర్భాం, పెద మంత్రిపేట, బైరిపురం,నరదయ్యపేట, గొట్టిపల్లి, బుదరాయవలస, కొత్త కర్ర, కొర్లాం, శిరియాలపేట, కుంచుగుమడాం, బిళ్ళలవలస, ఇప్పలవలస, చినబంటుపల్లి, సింగవరం, పతివానిపేట, వాసుదేవపురం, బోదండరవలస, చినమంత్రిపేట, లెంకపేట, చెల్లాపురం చినరవ్వాం, పెదరవ్వాం, విశ్వనాథపురం, కీలారిపేట,గ్రామాలు ఉన్నాయి.

# రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు

## విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు



గంట్యాడ , జనవరి23, మేజర్ న్యూస్ :

గంట్యాడ పోలీసు స్టేషన్ పరిధిలో బౌడార రహదారిపై రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టినట్లుగా విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు గురువారం తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. బౌడర రహదారిపై ప్రమాదాలకు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు పెరుగుదల ప్రధాన కారణంగా మారుతున్నాయన్నారు. వీటిని తొలగించేందుకు గంట్యాడ మండలం రామవరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి కామాక్షి నగర్ వరకు రహదారికి ఇరువైపుల గల మొక్కలను, తుప్పలను తొలగించి, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు,గంట్యాడ ఎస్సై సాయి కృష్ణ,, సిబ్బంది స్వయంగా మొక్కల తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించారు.

# మజ్జివలసలో భీమిలి నియోజకవర్గం ముఖ్య నాయకులతో సమావేశం మైన మజ్జి శ్రీను

భీమునిపట్నం, జనవరి 23, మేజర్ న్యూస్ :



భీమిలి నియోజకవర్గం ముఖ్య నాయకులు సమావేశం భీమిలి మండలం, మజ్జివలస పెదబాబు స్వగృహంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) హాజరు అయ్యారు. కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది .ఈ యొక్క సమావేశానికి సంబంధించిన విషయాలు భీమిలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను తెలిపారు.

# లోకేష్‌ను పీఎంగా చూడాలి

## గంటా రవితేజ అభిలాష





భీమునిపట్నం, జనవరి 23, మేజర్ న్యూస్ :

అందరూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఉపముఖ్యమంత్రిగా చూడాలని అంటున్నారని, పీ.వీ. నరసింహారావు తర్వాత తెలుగు వారెవరూ చేపట్టని ప్రధాని పదవిలో ఆయన్ను చూడాలని తాను కోరుకుంటున్నానని టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్న లోకేష్ ఎందుకు ప్రధాని కాకూడదన్నారు. లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం భీమిలి టి. డి. పి. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీలోని యువత స్ఫూర్తి ప్రదాతగా భావించే లోకేష్ దావోస్ లో ఉన్నా, లక్ష సభ్యత్వాలు చేసిన భీమిలిలోని ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం ఎంతో ఆనందకరమైన విషయమని చెప్పారు. ప్రజా సమస్యల పట్ల పట్టుదల, అంకితభావం, నిబద్ధత లోకేష్ పాదయాత్రలో కనిపించాయన్నారు. విద్యా శాఖ మంత్రిగా ఇంటర్ విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ప్రవేశపెట్టడంతో పాటు విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. లక్ష సభ్యత్వాలతో భీమిలి నియోజకవర్గం ఉత్తరాంధ్రలో ప్రథమ స్థానంలో నిలిచిందని నాయకులు, కార్యకర్తలకు రవితేజ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి, సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు, చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 2, 3 వ వార్డు కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మీ, గంటా అప్పల కొండ,ఎన్. హేమలత, మాజీ జడ్పీటీసీ బి. ఉమ, కురిమిన లీలావతి, బి. రమాదేవి, టీడీపీ నాయకులు గాడు వెంకటప్పుడు, గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, సరగడ అప్పారావు, డి.ఏ. ఎన్.రాజు, అనిల్ ప్రసాద్, అక్రమాని వెంకటరావు, కాళ్ళ నగేష్ కుమార్, తమ్మిన సూరిబాబు, ఎన్. లక్ష్మణ రావు, గొల్లంగి ఆనంద బాబు, గొలగాని నరేంద్ర కుమార్, పాసి త్రినాధ్ కుమార్, దాసరి శ్రీనివాసరావు, పిల్లా వెంకట రావు, దామోదరరావు, అన్నమయ్య, చిలక నరసింగరావు, మద్దిల దేవుళ్ళ, గరే చంద్ర మౌళి, గాడు వెంకట నారాయణ, కె. ప్రకాష్, సూరాల సత్యారావు,కూటమి నాయకులు కె. రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గవరపాలెంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పర్యటన.

## గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఏర్పాట్లు పరిశీలన.






అనకాపల్లి, జనవరి 23, మేజర్ న్యూస్:

స్థానిక గవరపాలెంలో వేంచేసియున్న శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 25 న నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.అప్పారావు, ఎస్డీఎస్పీ ఎం.శ్రావణి, సిఐలు టీవీ విజయ్ కుమార్, వెంకట నారాయణ తదితరలు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, పెంటకోట జగది, సూరిశెట్టి నర్శింగరావు, బుద్ధ భూలోకనాయుడు, కొణతాల కృష్ణంరాజు, కాంద్రేగుల శ్రీను, కేఎం నాయుడు, పొలిమేర శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు, గండేపల్లి మురళీ, దొడ్డి భోగేష, బుద్ధ సంతోష్, పెంటకోట సత్యనారాయణ, పిల్లా సత్యనారాయణ, పెంటకోట లక్ష్మీనారాయణ, మళ్ళ రాజు, కొణతాల లోకేష్, పొలమరశెట్టి సూర్య, దొడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పలనర్సింహా రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన కూటమి నాయుకులు..

ఆనందపురం జనవరి 23 మేజర్ న్యూస్



గురువారం భీమిలి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు శ్రీ రాజసాగి దేవి ప్రసన్న అప్పల నర్సింహారాజు జన్మదిన సందర్భంగా అయన స్వ గృహంలో మర్యాద పూర్వకం గా కలిసి సాలువ తో సన్మానం చేసిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అప్పల నర్సింహారాజు కొంత సమయం గడిపి తన పూర్వ జ్ఞాపకాలను వచ్చిన నాయుకులు తో పంచుకున్నారు.79 సంవత్సరాలు పూర్తి చేసుకొని 80 వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న ఆనందం లో పూర్వ జ్ఞాపకాలును చెబుతూ గౌరవ దివంగత ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నందమూరి తారక రామారావు గారు సమక్షంలో 1983 విజయనగరం బహిరంగ సభ లో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది అని, 1985 లో భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి గా నన్ను ఎన్టీఆర్ గారు ప్రకటించడం నాటి నుండి ఎమ్మెల్యే గా 2004 వరకు కొన సాగడం మే కాకుండా ఎన్టీఆర్ గారి కేబేనెట్ లో మంత్రి గా పనిచేయడం నా అదృష్టం అని, ఆరోజులలో పేదలకు కాలనీలుఇవ్వడం,చాలా దూర ప్రాంత గ్రామాల కు విద్యుత్ సరఫరా మరియు రోడ్లు వేయడం , ప్రతీ గ్రామానికి పాఠశాల, నియోజకవర్గం కు జూనియర్ కళాశాల ఇటువంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమం లు చేయడం నాకు ఆనందాన్ని కలిగించాయి అని, అయితే మా గ్రామం లో బ్రిడ్జి వేయాలి అనుకున్నా అనివార్య కారణాలు వలన బ్రిడ్జి పని జరగక పోవడం బాధకలిగించింది కావున కూటమి ప్రభుత్వం లో బ్రిడ్జి పని జరుగుతుంది అని ఆశిస్తున్నానని కూటమి నాయుకులు తో తన మాటల తో సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమం లోపాంద్రంగి టీడీపి సీనియర్ నాయుకులు కుచ్చెర్ల పాటి రామరాజు మహంతి అప్పలరమణ, (శ్రీనివాసరావు ) బర్నలా శ్రీనివాసరావు అలుగోలు బ్రహ్మం బీజేపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బిజేపి నాయకులు డి.సుధాకర్ వర్మ, బంక సీతం నాయుడు కొలుసు శ్రీను పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు.

## పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస, జనవరి 23, మేజర్ న్యూస్

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో గల అన్ని వార్డులలోనూ నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పలాస ఎమ్మెల్యే గౌత శిరీష అన్నారు.పురపాలక సంఘ పరిధిలోగల 11,13,19,22 మరియు 29 వ వార్డులలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి మంజూరు కాబడిన పవర్ బోర్లు (మంచినీటి బోర్లు) శంకుస్థాపన కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షతన గురువారం జరిగింది.30 లక్షల వ్యయం అంచనాలతో మొత్తం 6 పవర్ బోర్లకు సంబంధించిన శంకుస్థాపనలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, స్థానిక తెదేపా నేతలు గాలి కృష్ణారావు, దువ్వాడ శ్రీకాంత్, సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సదరం ధ్రువపత్రాల పరిశీలన



చీపురుపల్లి జనవరి 23 మేజర్ న్యూస్:

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులకు అందజేసిన సదరం సర్టిఫికేట్లు పరిశీలన గురువారం ప్రారంభమయ్యాయి. చీపురుపల్లి ఏరియా ఆసుపత్రి పరిధిలో సుమారు 3,680 మంది శారీరక వికలాంగుల సదరం సర్టిఫికేట్లు పరిశీలన జరగనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. దీనికోసం ఇప్పటికే జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ధ్రువపత్రాల పరిశీలన బృందం రోజుకి 50 మంది వికలాంగుల సదరం ధ్రువపత్రాలు, వికలాంగులను పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు. ఈనెల 23 నుంచి జూలై 14 వరకు పరిశీలన ప్రక్రియ కొనసాగనుంది. కేవలం శారీరక వికలాంగులకు మాత్రమే ఇక్కడ పరిశీలన అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.

# శ్రీ శివప్రియ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

## రిమ్స్ హాస్పత్రిలో రోగులకు పండ్లు, స్ట్రెచర్స్ పంపిణీ..!

### వీల్ చైర్స్, స్ట్రెచేర్స్ అందజేత.



శ్రీకాకుళం జనవరి 23 మేజర్ న్యూస్ :

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలో శ్రీ శివప్రియ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ, వీల్ చైర్స్, స్ట్రెచేర్స్ అందజేశారు. అదేవిధంగా రెడ్డి శివన్నారాయణ ఆధ్వర్యంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆలయాలలో పూజలు నిర్వహించి యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రానికి నారా లోకేష్ దశ..దిశనిర్దేశం చేసే స్థాయిలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం రిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డా.షకీలా,డాక్టర్ సుభాషిని వి బి. ఆర్.యం, డాక్టర్ షర్మిల డిప్యూటీ సూపర్డెంట్, డాక్టర్ అనిత సి హెచ్ ఆర్ ఎం, డాక్టర్ శ్రీదేవి డిసిఎస్ఆర్ఎం, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ రమేష్ నాయుడు ఏఆర్ఎంఓ ల చేతుల మీదగా పలు వార్డు లలో ఉన్న రోగులకు పళ్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త రెడ్డి చిరంజీవి, యువ నాయకుడు రెడ్డి శివన్నారాయణ ల సౌజన్యముతో వీల్ చైర్స్ స్ట్రక్చర్స్, పంపిణీ చేయడం రోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహదపడతాయని యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా వీటిని అందజేయడం అభినందినీయమని రిమ్స్ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ షకీలా, డాక్టర్ సుభాషిని లు రిమ్స్ ఆస్పత్రి తరఫున నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శివన్నారాయణ యువసేన, బలగా బుచ్చు పేట, బిజెపి టీడీపీ జనసేన కార్యకర్తలు, కూటమి నాయకులు శివప్రియ చారిటబుల్ ట్రస్ట్ యువత తదితరులు పాల్గొన్నారు.

# గుళ్ళ ఆట వస్తువులతో ఉన్న వ్యక్తిపై కేసు నమోదు

పరవాడ జనవరి 23 మేజర్ న్యూస్



గులాట ఆడించేందుకు వస్తువులతో సిద్ధమైన వ్యక్తిని స్థానిక పోలీసులు అదుపులోనికి తీసుకున్నారని సీఐ మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో రావాడ గ్రామ శివారులలో గుల్లాట ఆడుటకు సిద్ధం చేస్తున్న ఎర్ర నాగేశ్వరరావు అను వ్యక్తిని ఎస్సై మహాలక్ష్మి తన సిబ్బందితో పాటు వెళ్లి పట్టుకొని, అతని వద్దనున్న 3800 రూపాయల నగదు, గుల్లా టకు సంబంధించిన డొక్కు మరియు గుళ్లను స్వాధీనపరచుకొన్నారని తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసామని అన్నారు. గ్రామాల్లో ఎటువంటి జూ ధాల నిర్వహణ, కోడిపందాలు వంటివి నిర్వహిస్తున్నట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నానని అన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న తెలుగు తమ్ముళ్లు





పూసపాటిరేగ, జనవరి 23, మేజర్ న్యూస్ :-
ముఖ్యమంత్రి చంద్రబాబు వంశ వృక్షం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పూసపాటిరేగ తెదేపా పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. తెదేపా రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి, మాజీ ఎంపీపీ మహంతి చిన్ననాయుడు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు .ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ కార్యాలయంలో భారీ కేకును తెదేపా రాష్ట్ర కార్యదర్శి నిర్వాహక కార్యదర్శి మహంతి చిరునవ్వునాయుడు పార్టీ నాయకులు పసుపులేటి గోపి, సన్యాసినాయుడు, సాయి శ్రీనివాసరావు లతో కలిసి కట్ చేశారు. తెలుగు తమ్ముళ్లంతా స్వీట్లు పంచుకొని తెదేపా వర్ధిల్లాలి. చంద్రబాబు సారధ్యంలో నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ తెలుగు తమ్ముళ్లు నినాదాలు చేశారు. దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ గా తీర్చిదిండేందుకు విజన్ 2047 కు కృషి చేస్తున్న చంద్రబాబు, లోకేష్, కోటమి సంకల్పం నెరవేరాలంటూ తెలుగు తమ్ముళ్లు ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్య నిర్వాహ కార్యదర్శి కూనిశెట్టి గోవింద, టిఆర్పిఎస్సి పార్లమెంటరీ అధ్యక్షులు విక్రం జగన్నాథం, బాజీ జడ్పిటిసి ప్రసాదరావు, యువసేన నాయకులు కిషోర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు
- యువ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి
- జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రవికుమార్

ఆమదాలవలస, జనవరి 23, మేజర్ న్యూస్
తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, లోకేష్ జన్మదిన వేడుకల కేకును కార్యకర్తల మధ్య కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకులు నారా లోకేష్ జన్మదినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి లోకేష్ చేసిన కృషిని అభినందించారు. విద్యాశాఖ మంత్రిగా యువతకి ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని గుర్తు చేశారు. యువతకు పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం, అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఇటీవల దావోస్ లో ఆయన చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. కోటికి పైన తెదేపా సభ్యత్వాలు చేసి వారికి భీమా సౌకర్యం కల్పించే కార్యకర్తలకు భరోసా



ఇచ్చారన్నారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన దాతలను ఎమ్మెల్యే అభినందించి, సర్టిఫికెట్స్ ను అందజేశారు. రక్తదానం ప్రాణదానం తో సమానం అని, రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆపద సమయంలో రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు బోర గోవిందరావు, సంపత్ రావు మురళి, తోట రాము, రెడ్డి రాంబాబు, వందన ఉదయ్ కుమార్, కోరుకొండ రమణమూర్తి, ఎండ అప్పలనాయుడు, లంక నాగరాజు, నాగళ్ళ మురళి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏనుగులను తక్షణమే తరలించాలి

భామిని, జనవరి 23,మేజర్ న్యూస్
మండలం లో పాత ఘనసర గ్రామం లో ఏనుగులు నష్టపరుస్తున్న పంటలను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పరిశీలించారు .ఈ సందర్భంగా స్థానిక రైతులు ఏనుగుల వలన తమకు జరుగుతున్న నష్టాల్ని వివరిస్తూ ఈ ప్రాంతం నుంచి పూర్తిగా ఏనుగులను తరలించాలని డిమాండ్ చేశారు. దీంతో తక్షణమే స్పందించిన శాసనసభ్యులు జిల్లా అటవీ శాఖ అధికారిణి ప్రసున తో జిల్లా కలక్టర్ శ్యాం ప్రసాద్ తోనూ మరియు రాష్ట్ర అటవీ అధికారి ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ చిరంజీవి చౌదరి తో మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు గా ఏనుగులు పంట పొలాలను నాశనం చేస్తూ, ప్రాణ నష్టం కలిగిస్తూ భీభత్సం కలిగిస్తున్నాయని, తక్షణమే ఏనుగులు తరలింపు చేయడానికి చర్యలు తీసుకోవాలని మరియు గత 5 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పంట నష్టం విడుదల చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అదేశించియున్నారు. రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఏనుగులవలన జరుగుతున్న నష్టం పై గత ప్రభుత్వం, గత పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారన్నారు. ఎమ్మెల్యే జయ కృష్ణ మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న నష్టాలు చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని, అధికారుల వలన కాకపోతే రైతులకు వీటిని తరలించే భాద్యత అప్పగించాలని, ఎలాంటి కేసులు పెట్టినా సహించేది లేదన్నారు. గత పాలకులు రైతుల ప్రాన, ధన రక్షణలో అశ్రద్ధ వహించడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు మెడిబోయిన జగదీష్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోజూరు తేజోవతి , మాజీ ఎంపిపి భూపతి ఆనంద్, భామిని టిడిపి మండల అధ్యక్షులు బోగపురపు రవినాయుడు , బిజెపి మండల సీనియర్ నాయకులు తిరుపతి రావు , జనసేన మండల అధ్యక్షులు రుంకు కిరణ్ , సీనియర్ నాయకులు పొన్నాడ నాగేశ్వర రావు మరియు కూటమి నాయులు, కార్యకర్తలు,బాధిత రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## మండలంలో వేర్వేరుగా

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





కొత్తూరు జనవరి 23(మేజర్ న్యూస్ ):
పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానికనాయకులు వేర్వేరు గా నిర్వహించారు.మండల పరిషత్ నేత దేశం నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆయన స్వగృహం ఆవరణలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులుమధ్య ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అందరి సమక్షంలోకేక్ ను కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.వైసీపీ ప్రభుత్వంలో చిన్నా భిన్నమైన విద్యా వ్యవస్థను గాడి లో పెట్టి సమూల మార్పులు తీసుకొని రావడానికి విశేష కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. విశాఖకేంద్రంగా ఐటి అభివృద్ధి చేయడానికి ఐటి కంపెనీల తో సంప్రదించి ఐటి కంపెనీలు తీసుకొని వస్తున్నారనిఅన్నారు. రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టేందుకుపారిశ్రామిక వేత్తలతో సంప్రదిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో లోతుగెడ్డ తాతబాబు, దారపు రామకృష్ణ, లోతుగెడ్డ రవికుమార్, యల్ రాంబాబు,కోయిలాపు సంజీవరావు, నివగాం యంపిటిసి ప్రతినిధి సంజీవరావు , రేగాన తిరుపతి రావు ఉదయ్, ఆదినారాయణ ఉన్నారు. జన్మదిన వేడుకలలో భాగంగా దేశం మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాతల గాంధీ, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తర కొండ మోహనరావు ఆధ్వర్యంలో స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపు కొన్నారు.రాష్ట్రభివృద్ధికి నారా లోకేష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు కొని యాడారు. ఈ వేడుకలు లో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తర కొండ మోహనరావు, మాతల గాంధీ, మాజీ సర్పంచ్ ఆగతముడి అరుణ్ కుమార్, ముగితి కృష్ణారావు, మాజీ సర్పంచ్ ఆగతముడి మాధవరావు, చోడవరపు లోకేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు లోకేష్

## టిడిపి నేత సలాన మోహనరావు





మెలియాపుట్టి. జనవరి 23. మేజర్ న్యూస్ :
రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ తండ్రికి తగ్గ తనయుడు అని మాజీ ఎంపీపీ తెలుగుదేశం నేత సలాన మోహనరావు అన్నారు. గురువారం మెలియాపుట్టి రాధాకాంత స్వామి ఆలయంలో మంత్రి లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ రాధా కాంత స్వామి ఆలయంలో మంత్రి పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ నేతలకు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి, యువతకు స్ఫూర్తి మంత్రి లోకేష్ జన్మదినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతకి ఉపాది అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మంత్రి లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా అట్టడుగు వర్గాల సమస్యలను స్వయంగా పరిశీలించి వారి కుటుంబాలలో వెలుగులు నింపడమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న అవిశ్రాంత కృషివలుడు మంత్రి లోకేష్ అని పేర్కొన్నారు. కోటి పైన టిడిపి సభ్యత్వాలు చేసి వారికి భీమా సౌకర్యం కల్పించడంలో పార్టీ కార్యకర్తల పైన ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, నంబాల వెంకటరావు, బైరసింగి దినకర్, తామాడ భాస్కర్ రావు, బసవ పరమేశ్వర రెడ్డి, యు .వసంత కుమార్, కృష్ణారావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళీ వన ఆశ్రమ సత్సంగ సమావేశాలు

పాలకొండ, జనవరి 23మేజర్ న్యూస్
మండలంలోని చిన్న మంగళాపురం గ్రామంలో కాళీ వన ఆశ్రమ సత్సంగ సమావేశాలు ఘనంగా జరిగాయి. కాళి వన ఆశ్రమ పీఠాదిపతులు పూజ్యశ్రీ యోగిని చంద్రకాళి ప్రసాద మాతాజీ ఆధ్వర్యంలో ఈ సత్సంగసమావేశాలు జరిగాయి. సుప్రభాత పూజలు, ఆధ్యాత్మిక ప్రవచనలతో పాటు నగర సంకీర్తనలు జరిపి అంగరంగ వైభవంగా ఈ



కార్యక్రమం జరిపారు. ప్రతిమనిషిలో అంతర్లీనంగా దాగి ఉన్న క్షమాగుణం, సాయం చేసే తత్వం పెంపొందించడమే ఈకార్యక్రమ ముఖ్యోద్దేశం అని ఈర్ష్య, ద్వేషం, కామక్రోదాలను విడనాడి సాటి మనిషికి సహాయపడటమే భగవంతుడికి సేవ చేయడమని చంద్రకాళి మాతాజీ తెలిపారు. ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకొని ప్రతి ఒక్కరు తమలోని భయాందోళనలు పోగొట్టుకోమని ఆమె సందేశం ఇచ్చారు.

# మోడల్ పాఠశాలలో సోషల్ ఆడిట్..



నరసన్నపేట జనవరి 23 మేజర్ న్యూస్:
ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ఈదులవలసలో గురువారం సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది.నాడు -నేడు, ఎండిఎం, టాయిలెట్స్, రూముల నిర్మాణ పనులు, ప్యూర్ ఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టం, ఫిజికల్ ఎడ్యుకేషన్ గదులను సందర్శించి నాణ్యతను నిర్మాణ వ్యయాలను, పనుల నిర్వహణకు సంబంధించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఆడిట్ అధికారులు పి రామారావు, కే. సత్తిబాబు, కే రాజు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిభ్రవరి నెలాఖరులోగ వ్యవసాయ రుణాలు

# పునరుద్ధరణ చేసుకోవాలి



కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్ న్యూస్:
స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)లో వ్యవసాయ రుణం తీసుకున్న రైతులు పిభ్రవరి 28వ తేదీలోగా 7శాతం వడ్డీతో రుణాలను పునరుద్ధరణ (రెన్యువల్) చేసుకోవాలని స్థానిక పీఏసీఎస్ సీఈఓ మెండ సత్యనారాయణ తెలిపారు. ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ పీఏసీఎస్ వ్యవసాయ రుణం తీసుకున్న రైతులు 7శాతం వడ్డీతో పాటు ఓర్జినల్ 1బి, బయోమెట్రిక్ పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పోటో తీసుకొని పీఏసీఎస్ కార్యాలయంకు వచ్చి మీ యొక్క రుణంను ఫిబ్రవరి 28వ తేదీలోగా రెన్యువల్ చేసుకోవాలని, లేకుంటే 13శాతం అపరాధ వడ్డీ తో లోన్ మొత్తం చెల్లించాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

# మండల కేంద్రంలో అస్తవ్యస్తంగా ట్రాఫిక్

రణస్థలం, జనవరి 24, మేజర్ న్యూస్:
రణస్థలం మండల కేంద్రంలో రామతీర్థం కూడలి వద్ద నిత్యము రద్దీగా ఉంటుంది. చేపలు మాంసము కూరగాయలు బజారు ఒకే దగ్గర ఉండటం వల్ల నిత్యము ఆ కోడలిలో ట్రాఫిక్ కి ఇబ్బందికరంగా ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చూసి చూడనట్లుగా పోలీసు వారు కూడా ఇంతవరకు పట్టించుకోవడం లేదు. కూరగాయల వ్యాపారస్తులు జాతీయ రహదారి డివైడర్ పైన అమ్మకాలు జరుపుతున్నారు. ఆ కూడలి వద్ద రాకపోకలకు ప్రజలు ఫిబ్రవరి 7వ తేదీ నుంచి కామర్సించడం శ్రీ మహాలక్ష్మమ్మ జాతర జరగబోతుంది. రామ్ తీర్థాలు కూడలిలో ఈ విధంగా ట్రాఫిక్ సమస్య ఉంటే ఇబ్బందులకు గురి అవకాశం ఉంది ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. గురువారం సీఐ అవతారం ఎస్సై చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి ఇక్కడ పరిస్థితుల్ని పరిశీలించారు వ్యాపారస్తులతో మాట్లాడారు. అలాగే కాలువలపై మెట్లు కట్టడం వల్ల పారిశుద్ధ్య పనులకు ఇబ్బంది కలుగుతుందని.. రోడ్లపై వ్యాపారస్తులు చెత్త వేయడం వల్ల.. ప్రజలు అనారోగ్య పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని రోడ్లపై ఉన్నటువంటి తోపుడు బళ్ళు మరియు. పండ్లు అమ్మే బళ్ళు.. కూరగాయ బళ్ళు. ఫాస్ట్ ఫుడ్ బళ్ళు. డివైడర్ పై అమ్మే వ్యాపారస్తులు తక్షణమే ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. నోటీసులు వ్యాపారస్తులు అందుకున్న వెంటనే తక్షణమే ఖాళీ చేయాలని. చట్టపరమైన చర్యలు తీసుకోబడును అధికారులు ఆదేశించారు.



# అవగాహన కార్యక్రమం

పాలకొండ, జనవరి 23, మేజర్ న్యూస్:
జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం పాలకొండ పట్టణంలో విద్యార్థిని విద్యార్థులతో స్థానిక ఇంధన శకటాల ప్రధాన అధికారులు,టి వేణుగోపాల్ మరియు ఎన్ నవీన్ కుమార్ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రధాన రహదారి శ్రీ కోటదుర్గమ్మ ఆలయ జంక్షన్ నుంచి ఎలా జంక్షన్ వరకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సేఫ్ డ్రైవింగ్ ముద్దు రేష్ డ్రైవింగ్ వద్దు అని నినాదాలు చేసి ప్రజలకు,వాహన ఆపరేటర్లకు అవగాహన కల్పించారు అనంతరము ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులతో రోడ్డు భద్రత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు,వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వం నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా నిబంధనలు తెలుసుకొని డ్రైవింగ్ చేయాలని సరియైన ద్రవపత్రాలు కలిగి ఉండాలని వెల్లడించారు, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు త్రిబుల్ రైడింగ్ సరికాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందితోపాటు విద్యార్థులు తో పాటు ప్రైవేటు వాహనాల ఆపరేటర్లు పాల్గొన్నారు.



# అధికార ముంటే ఇలానే చేస్తారా.! భాదితులు ఆవేదన.!

● అధికార పార్టీ అడ్డగోలు అనుమతులు. నామినేటెడ్ పోస్టుల్లా గోశాలలు పంపిణీ.! ● తప్పు మీద తప్పు చేస్తున్న అధికారులు..!

● కొన్ని తిరస్కారం. మరికొన్ని ఆమోదం.! ● మిన్నకుండిపోయిన ప్రతిపక్షం..!కారణాలు అనేకం.!

● వ్యవస్థలు నాశనమయ్యాయని భాదితులు గగ్గోలు.! ● ఆర్టీఐ తో వెలుగు చూడనున్న మరిన్ని నిజాలు.!





మెరకముడిదాం జనవరి 23 మేజర్ న్యూస్

ఆధికారమంటే ఇదేరా! అంటున్న టీడీపి నేతలు. వైసిపి పాలనలో వారు మూడాకులు తింటే! మేమిప్పుడు ఆరాకులు తింటున్నాం మా మూతులు వాసన చూడండి అన్నట్లు టిడిపి నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. మాతో మీరు పోటీకి రాగలరా! అన్న రీతిలో మండల అదికార తెలుగు దేశం నాయకులు పథకాలు అమలు లో నిభందనలు ఉల్లంఘించి మరీ దూకుడు గా వెళుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ను గాలికి వదిలేసి అడ్డగోలుగా గోశాలలు మంజూరు లో నామినేటెడ్ పదవులు పంచి పెట్టిసినట్లు గోశాలలు పంచిపెడుతున్నారని బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి.అధికారుల వద్దకు వచ్చిన 71 దరఖాస్తుల్లో ఇప్పటి వరకూ దాదాపు 30 వరకూ రిజక్టు కావడమే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఉన్న 42 లో ఇప్పటి వరకూ రెండే, రెండు గ్రౌండ్ అయినట్లు తెలుస్తోంది. మిగిలిన 40 దరఖాస్తులో కూడా పూర్తి సమాచారం లేదనే తెలుస్తొంది. అధికార పార్టీ తప్పులు చేస్తున్నారని చెప్పడానికి ఉదాహారణ ఇంతకన్నా ఏముంటుంది. దరఖాస్తు దారునికి ఏ అనుమతులు లేకున్నా, వాడు మావాడు, వీడు మావాడు,అంటూ దరఖాస్తులు.71 మందికి రికమండేషన్ చేసిసి ఆధికారుల వద్దకు పంపించేసారు. దీంతో అదికారులు డోలాయ మానం లో పడ్డారు. " మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు అధికారులు, టిడిపి నాయుకులు తీరుతో లబో, దిబో అంటున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయం పై టిడిపి నాయకులు కొందరు ప్రశ్నిస్తే, అధికార పార్టీ అధినాయుకులు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వెరసి మండలంలో ఎన్నడూ లేనంతగా అక్రమాలు, అవినీతి జరుగుతోందన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఆదికార పార్టీ అడ్డగోలు అక్రమాలు కళ్ళకు కట్టినట్టు కనపడినా! వైసిపి నేతలు నోరు మదపడం లేదు. దీనికి కారణం కూడా ఉంది. వైసీపీ నాయకులకు కూడా నాలుగు పంచాయితీల లో ఈ గోశాలలు ఇచ్చారనే ఆరోపణలూ ఉన్నాయి. పరిస్థితి ఇలానే ఉంటే రాబోయే రోజుల్లో పథకాలును అదికార పార్టీ వారు నిభందనలు కు విరుద్దంగా, పథకాలును నామినేటెడ్ పదవులు లా పంచేసుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని మండల ప్రజానీకం గగ్గోలు పెడుతోంది. ఆర్టీఐ దరఖాస్తు తోనేడో రేపో మరిన్ని నిజాలు వెలుగుచూసే అవకాశముంది.

**గోశాలలు అవినీతికి ఆధారాలివిగో !**

మండలానికి మొత్తం 72 గోశాలలు మంజూరయ్యాయి. వీటి మంజూరుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను పెట్టింది. ఈ పథకంలో గోశాల పొందాలంటే ముఖ్యంగా నాలుగు డాక్యుమెంట్లు ఉండాలి. 1. లబ్దిదారుని సంతం తో కూడిన దరఖాస్తు 2. సర్వేయర్, విఆర్ఓ లాండ్ పోజిషన్ సర్టిఫికెట్ 3. వెటర్నరీ అసిస్టెంట్ సంతకం తో కూడిన పారం 4. పంచాయితీ కార్యదర్శి, పంచాయితీ సర్పంచ్ సంతకాలు చేసి గ్రామ పంచాయితీ ఆమోదం తెలిపిన తీర్మానం. ఇందులో ఏ ఒక్కటి లేకపోయినా, గోశాల మంజూరు ఇవ్వకూడదు. ఇదిలా ఉండగా వెటర్నరీ డాక్టరు వద్దకు మంజూరు కొరకు వచ్చిన 71 దరఖాస్తులు లో కొందరికి ఆవులు లేవు. మరి కొందరికి పంచాయితీ తీర్మాణాలే లేవు. ఇంకొందరికి పొజిషన్ సర్టిఫికెట్లు లేవని సమాచారం. అయినా అదికార పార్టీ ఒత్తిడితో మెరకముడిదాం పశు వైద్యాధికారిణి డాక్టర్ హైమావతి మంజూరుకు రిమార్కులతో కూడిన సిఫార్సును ఉపాధి హామీ కార్యాలయం కు పంపించేసినట్లు సమాచారం. అయితే నిభందనలు కు విరుద్ధంగా ఉన్నాయని సుమారు 30 మంది దరఖాస్తులను వెనక్కి పంపినట్లు అత్యంత విశ్వసనీయ సమాచార మేరకు తెలుస్తోంది. మెరకముడిదాం పశు వైద్యాధికారిని ఈ అవినీతిపై ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.యదేచ్ఛగా! అక్రమాలు జరుగుతూనే ఉన్నాయని అర్హత గల లబ్దిదారులు గగ్గోలు పెట్టినా! మా రూటే సెపరేటు అన్నట్లు ఇటు అదికార పార్టీ నాయకులు, అటు అధికారులు వ్యవహరించడం పై చేసేది లేక మండల ప్రజానీకం ఓటుతో బుద్ధి చెప్పడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నట్లు అధికార పార్టీలోని ఆరు పంచాయితీలకు చెందిన టిడిపి నాయకులు మేజర్ న్యూస్ కి తన మనస్సులో మాటను వెలిబుచ్చారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ఈ అవినీతి ఆరోపణలు పై జిల్లా అధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## ఏనుగులు సమస్యలను ఉన్నతాదికారుల దృష్టికి

### ఏనుగులు తరలించాలి

### పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహానిక

### ఎమ్మెల్యే జయకృష్ణ హామీ

భామిని /సీతంపేట జనవరి 23 మేజర్ న్యూస్

భామిని మండలం పాత ఘనసర గ్రామం లో ఏనుగులు నష్టపరుస్తున్న పంటలను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ గురువారం పరిశీలించారు .ఈ సందర్భంగా స్థానిక రైతులు ఏనుగుల వలన తమకు జరుగుతున్న నష్టాల్ని వివరిస్తూ ఈ ప్రాంతం నుంచి పూర్తిగా ఏనుగులను తరలించాలని డిమాండ్ చేశారు. దీంతో తక్షణమే స్పందించిన గౌరవ శాసనసభ్యులు జయకృష్ణ జిల్లా అటవీ శాఖ అధికారిణి శ్రీమతి ప్రసూన గారితో జిల్లా



కలక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్ గారితోనూ మరియు రాష్ట్ర అటవీ అధికారి ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ శ్రీ చిరంజీవి చౌదరి. గారితో మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు గా ఏనుగులు పంట పొలాలను నాశనం చేస్తూ, ప్రాణ నష్టం కలిగిస్తూ భీభత్సం కలిగిస్తున్నాయని, తక్షణమే ఏనుగులు తరలింపు చేయడానికి చర్యలు తీసుకోవాలని మరియు గత 5 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పంట నష్టం విడుదల చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని అదేశించియున్నారు. రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఏనుగులవలన జరుగుతున్న నష్టం పై గత ప్రభుత్వం, గత పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారన్నారు. గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న నష్టాలు చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని, అధికారుల వలన కాకపోతే రైతులకు వీటిని తరలించే భాద్యత అప్పగించాలని, ఎలాంటి కేసులు పెట్టినా సహించేది లేదన్నారు. గత పాలకులు రైతుల ప్రాన, ధన రక్షణలో అశ్రద్ధ వహించడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు మెడిబోయిన జగదీష్ , రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ గర్భాన సత్తిబాబు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి మోజూరు తేజోవతి ,మాజీ ఎంపిపి భూపతి ఆనంద్, భామిని టిడిపి మండల అధ్యక్షులు బోగపురపు రవినాయుడు, బిజెపి మండల సీనియర్ నాయకులు తిరుపతి రావు, జనసేన మండల అధ్యక్షులు రుంకు కిరణ్, సీనియర్ నాయకులు శ్రీ పొన్నాడ నాగేశ్వర రావు మరియు కూటమి నాయులు, కార్యకర్తలు,బాధిత రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్ జె డి చిన్మయిదేవి

బాడంగి, జనవరి 23, మేజర్ న్యూస్:

బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టును గురువారం విశాఖపట్నం ఐసిడిఎస్ జోన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి చిన్మయి దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు బాడంగి సెక్టార్ లోని గజరాయుని వలస వన్, టూ, అంగన్వాడి కేంద్రాలను కూడా తనిఖీ చేశారు ఫ్రీ స్కూల్ పిల్లలకు హాజరు వేసి హాజరు పట్టికను పరిశీలించారు స్టాక్ రిజిస్టర్ గుడ్లు ఏ రంగులో స్టాంపు వేశారు బరువు నాణ్యతలను పరిశీలించారు అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఉన్న త్రాగునీరు,



ఎలక్ట్రిసిటీ, కిచెన్ గార్డెను ఉందా లేదా అని అడిగి తెలుసుకొని పరిశీలించారు కిచెన్ గార్డెన్ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పెంచాలని ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు మెడికల్ కిట్లను పరిశీలించారు పిల్లల బరువు ఎత్తులను కొలిచి బరువు తక్కువ గల పిల్లలకు కౌన్సిలింగ్ లను ఇచ్చారు అదేవిధంగా అంగన్వాడి 2వ కేంద్రంలో కూడా గర్భిణీలు బాలింతలు మిగిలిన తల్లులకు ప్రభుత్వం అందించే ఆహారము టి హెచ్ ఆర్ మీకు సకాలంలో ప్రభుత్వము నిర్దేశించినటువంటి మోతాదులో అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఆ ఆహారమును ఏ విధంగా వాడుతున్నారు అని అడిగి వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు స్థానిక సి డి పి ఓ కె రాజ్యలక్ష్మి బొబ్బిలి ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి సెక్టార్ సూపర్వైజర్ ఎస్ కే గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర ఏపీలోనే సరికొత్త అధ్యాయం

ఏపీ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

విశాఖపట్నం, జనవరి 23, మేజర్ న్యూస్ :

యువగళం పాదయాత్రతో టీడీపీ జాతీయ కార్యదర్శి శ్రీ నారా లోకేష్ ఏపీలో సరికొత్త అధ్యాయం సృష్టించారని ఏపీ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ శ్రీ ఎంవీ ప్రణవ్ గోపాల్ లు అభిప్రాయపడ్డారు. వీఎంఆర్‌డీఏ చైర్మన్ శ్రీ ఎంవీ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో గురువారం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో ఐటీ, మానవవనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి పెట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారిద్దరూ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా లోకేష్ పాదయాత్ర చేస్తూ ఈ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువ నేత లోకేషే కీలక పాత్ర పోషించారు అని అన్నారు. తన పుట్టినరోజు వేడుకలకు కూడా దూరంగా ఉండి రాష్ట్రాభివృద్ధి కోసం దావోస్ వెళ్లిన చిత్తశుద్ధి లోకేష్‌దంటూ కొనియాడారు. ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేని తనలాంటి సాధారణ వ్యక్తికి గొప్ప అవకాశమిచ్చి వీఎంఆర్‌డీఏ చైర్మన్ బాధ్యతలు అప్పగించారని లోకేష్‌కు ఎం వి ప్రణవ్ గోపాల్ ధన్యవాదాలు తెలియజేశారు.

**400 మంది రక్తదానం...** ఐటీ, మానవవనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌గారి పుట్టిన రోజు సందర్భంగా వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు, యువత ఇలా సుమారు 400మంది వరకు రక్తదానం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఉచిత వైద్య శిబిరం లో భాగంగా మహిళలకు ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఉచిత దంత వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం 100 కేజీల భారీ కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు.



కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జి, ఉత్తర ఎం ఎల్ ఏ విష్ణు కుమార్ రాజు కుమార్తె శ్యామల దీపికా, కూటమి పార్టీల నేతలు బుడుమూరి గోవింద్, ఈతలపాక సుజాత, పుచ్చా విజయకుమార్, నాగ లక్ష్మి, మగ్రివేముల శ్రీనివాస్, అనంత లక్ష్మి , రతన్ కాంత్, పల్లా ఉమారాణి, అనేక మంది టీడీపీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## తండ్రి కార్యదీక్ష, తాత పట్టుదల లోకేష్ సొంతం..

### టిడిపి ఆశాజ్యోతి, రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శి లోకేష్.

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

### టిడిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు.

నరసన్నపేట జనవరి 23 మేజర్ న్యూస్ :

నరసన్నపేట టిడిపి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి, రాష్ట్ర భవిష్యత్ తరానికి







మార్గదర్శి, ఎదిగిన కొద్ది ఒదిగి ఉండే గుణం కలిగిన లోకేష్ ఆదర్శవంతమైన నాయకుడని, ఎన్టీఆర్ సిద్ధాంతాలు అనుగుణంగా టిడిపి పార్టీ మనుగడలో కీలక పాత్ర పోషిస్తూ, యువగళం పాదయాత్రతో తన శక్తిని చాటి గత ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టి టిడిపి అధికారంలోకి రావడానికి బీజం వేసిన లోకేష్ నవతరం నాయకుడని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పార్టీకి బలం చేకూర్చిన నాయకుడుగా అభివర్ణించారు. గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా వినూత్న పథకాలతో పల్లెల్లో అభివృద్ధి, ఎల్ఈడి వెలుగులను నింపిన నాయకుడిగా, ప్రస్తుతం విద్యాశాఖ మంత్రిగా గత ప్రభుత్వ విధానాల వల్ల భ్రష్టు పట్టిన విద్యా విధానాలపై తనదైన శైలిలో ముందుకు సాగుతూ, యువతకు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తూ పార్టీ భవిష్యత్తుకు యువత భవిష్యత్తుకు దిక్సూచిలా ముందుకు నడుస్తున్న యువ నాయకుని అడుగుజాడల్లో పార్టీ మరింత ముందుకు సాగుతుందని, తండ్రి కార్యదీక్ష, తాత పట్టుదల లోకేష్ సొంతమని, చంద్రబాబు తర్వాత లోకేష్ టిడిపి పార్టీ రథసారధిగా నాయకుడిగా పార్టీ ప్రజల అభిమానాన్ని పొందుతారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తూరు జనవరి23(మేజర్ న్యూస్)

కొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 9 గంట ల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టెక్కలి ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శంకరరావు ఒకప్రకటన లో తెలియ జేశారు.కొత్తూరు 33/11కెవి సబ్ స్టేషన్లో మెట్టూరు సర్వీస్ పాత బ్రేకర్ తీసి క్రొత్తబ్రేకర్ అమర్చబడునని, మరియు మెంటేనేన్స్ పనుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని



విద్యుత్ శాఖ జారీ చేసిన ప్రకటన లో పేర్కొన్నారు.కావున సబ్ స్టేషన్ పరిధి లో గల కొత్తూరు, మహాసింగి, బాడీగాం ,కుంటిభద్ర, వసప కాలనీ ,మెట్టూరు , నీలకంఠ పురం, లబ్బ ,గొట్టిపల్లిపరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయంకలుగుతుందని ఆ ప్రకటన లో పేర్కొన్నారు.కావున విద్యుత్ సిబ్బంది కి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం : ఎమ్మెల్యే బగ్గు

3.20 కోట్లతో బీటి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం.. ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన పారశెల్లి గ్రామస్తులు..

నరసన్నపేట జనవరి 23 మేజర్ న్యూస్ :

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. 3.20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అల్లాడ వయా పారశెల్లి,రెల్లివలస బీటి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శాసనసభ్యులు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడంతో గ్రామాల్లో రోడ్లు,కాలువలు శిథిలావస్థకు చేరిపోయాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని నియోజకవర్గంలో అన్ని విధాల అభివృద్ధి చేయడం లక్ష్యమని పేర్కొన్నారు. ఇటీవల గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ, కార్యక్రమాల్లో ప్రజల నుంచి రోడ్లు కాలువలు కావాలని వినతులు ఎక్కువగా అందాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

**మా గ్రామ ప్రజల చిరకాల కల సహకారం చేసిన ఎమ్మెల్యే :**

పారశెల్లి గ్రామ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న డబ్బీరు కిషోర్ చంద్ పట్నాయక్, సర్పంచ్ డబ్బీరు కిరణ్ చంద్ పట్నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ గ్రామానికి ఎన్నో ఏళ్లుగా ఎన్నో ప్రభుత్వాలు చేయలేని ఈ రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సహకారం చేశారని, గ్రామస్తుల చిరకాల కల నెరవేర్చి అభివృద్ధికి సహకారం అందించిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు, తమ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, జలుమూరు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు,మాజీ ఎంపీటీ సభ్యులు,నీటి సంఘ సభ్యులుఇతర ప్రజాప్రతినిధులు మరియు మండల అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### ఉచిత పశువైద్య శిబిరాలు పాడి రైతులకు
# ఎంతో ఉపయోగకరం

**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న పశువైద్య శిభిరాలు పాడిరైతులకు ఎంతో ఉపయోగకరం అని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఏఎంసీ చైర్మన్ వెలమల విజయలక్ష్మి కామేశ్వరావులు అన్నారు. మండలంలో గల సరియాపల్లి, వాండ్రాడ గ్రామాల్లో గురువారం



పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, ఎం. ప్రజ్ఞచైతన్యలు ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరాలలో అమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని వీటిని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పశువులకు మందులు వేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక సహాయకులు జి. వెంకటరావు, కె. నరిసింహులు, గ్రామ పెద్దలు చల్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### గాంధీజీ సేవా సమితి ఆధ్వర్యంలో
# నేతాజీ 128 వ జయంతి

**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్ న్యూస్:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో సంఘ సేవకులు నౌగాపు నాగరాజు, సుసరాపు సూరిబాబు, సకల భక్తుల త్రినాథ్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశ సేవే జీవిత లక్ష్యంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని గాంధీజీ సేవా సమితి



ప్రతినిధులు పిలుపునిచ్చారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. గాంధీజీ సేవాసమితి కార్యదర్శి సుసరాపు సూరిబాబు మాట్లాడుతూ, నేతాజీ చూపిన బాటలో యువత నడవాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ మాట్లాడుతూ నేతాజీ స్వపరిపాలన కోసం బ్రిటిష్ వాళ్ళను ఎదిరించడానికి ఆజాద్ హింద్ పౌజ్ స్థాపించి భారతీయ సైనికుల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించారని కొనియాడారు. దేశ స్వాతంత్రం ఉద్యమంలో నేతాజీ పాత్ర మహోన్నతమనే చెప్పారు. ఆయన స్ఫూర్తితో యువత దేశ సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు. సుమో చంద్రబోస్ స్ఫూర్తితో అందరికీ విద్య, వైద్యం అందించాలని నినాదంతో ముందుకు సాగుతామని సకల భక్తుని త్రినాథ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శిరసాల శ్రీనివాస్, జామి చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, సకల భక్తుల శ్రీనివాస్, మూగు మురళి, బోయిన శ్రీనివాస్, కూన భాస్కర్, రఘుపాత్రుని రామారావు , మంచాల వెంకటరమణ, నౌపడ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ కార్యాలయంలో
# మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్ న్యూస్:**
గురువారం రాష్ట్ర విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ ఆద్వర్యంలో జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్‌చేసి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలను అందజేశారు. అలాగే వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కుమారుడు కింజరాపు తనోజ్ నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, దేశం నేతలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, నంబాళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమి
# ఆక్రమణ వెంచర్ పై దర్యాప్తు చేయండి

**- తహసీల్దార్ కు పిర్యాదు చేసిన గూనభద్ర గ్రామస్తులు**

**కొత్తూరు జనవరి 23(మేజర్ న్యూస్):**
కొత్తూరు మండలం గూనభద్ర గ్రామం సమీపం అలికాం బత్తిలిఆర్ అండ్ బి ప్రక్కన విశాఖ వారు వేసిన వెంచర్ లోప్రభుత్వ గ్రామ కంఠం భూమి ఆక్రమించు కొన్నారని,వెంటనే దర్యాప్తు జరిపి ప్రభుత్వ భూమిని వెలికి తీయాలని గూనభద్ర గ్రామస్తులు తహసీల్దార్‌కు పిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి ఆక్రమించు కొని ప్రభుత్వ భూమిలో ప్రహరీ గోడ నిర్మించారని దీనిపై తాము ప్రశ్నిస్తే ఆక్రమించుకొన్న భూమి తమదేనని అంటున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. పిర్యాదు పై తహసీల్దార్ రవిచంద్ర వద్ద ప్రస్థావించగా పిర్యాదు రావడం వాస్తమేనని తెలిపారు.దీని పై విచారణ చేయాలని మండల సర్వేయర్, సిబ్బంది ని ఆదేశించామని తెలిపారు.విచారణ లో ఆక్రమణ ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తెలిపారు.



# సూర్య కథనంతో
# అగ్ని ప్రమాద బాధితులకు భాసట ..

## బాధితులను పరామర్శించిన మార్పు విజయకుమార్

**నరసన్నపేట జనవరి 23 మేజర్ న్యూస్:**
పోలాకి మండలం కొల్లివలస గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం వల్ల సర్వస్వం కోల్పోయిన బాధితులను ప్రముఖ స్వచ్ఛంద సేవా కార్యకర్త, మార్పు ఈశ్వరమ్మ ఈశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ గురువారం పరామర్శించారు. వివరాలు తెలుసుకొని తమ వంతు సహాయం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రికలో వచ్చిన కథనం మేరకు ఇక్కడకు వచ్చి పరిశీలించడం జరిగిందని, అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందించేందుకు తమ మిత్రబృందం, కాలింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొంత ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. కొల్లివలస ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చమళ్ళ వెంకటేశ్వరరావు బాధితుల సహాయార్థం పోలాకి మండల ఉపాధ్యాయుల సహకారంతో కొంత ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా బాధితులు సూర్య దినపత్రిక కథనాలతో తమకు సహాయము అందించేందుకు పలువురు



ముందుకు వస్తున్నారని, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తమ వంతు సహకారాన్ని అందించేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో తెర్లాం భేష్

## బొబ్బిలి నియోజక వర్గ ప్రత్యేక అధికారి నూకరాజు ప్రశంసలు



**తెర్లాం జనవరి 23( మేజర్ న్యూస్)**
గత నెల నుంచి నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యల పరిష్కరించడంలో తెర్లాం తహశీల్దార్ జె హేమంత్ కుమార్ ను బొబ్బిలి నియోజక వర్గ ప్రత్యేక అధికారి నూకరాజు అభినందించినట్టు విశ్వస నీయ సమాచారం. జిల్లా కలెక్టర్ వారి ఆదేను సారం నియోజక వర్గ ప్రత్యేక అధికారి నీ ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యలు ఏవిధంగా పరిష్కరించ గలిగారో చూడాలని అన్న ఆదేశాల మేరకు బొబ్బిలి నియోజక వర్గ ప్రత్యేక అధికారి ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి నూకరాజు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.. తె ర్లాం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 293 వినతులు పైన ప్రత్యేక అధికారి నూకరాజు ఆయా లబ్ధిదారుల తో ఫోన్లో మాట్లాడి సమాచారం తెలుసు కున్నారు.. దాంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ సమస్యలపై న తహశీల్దార్ హేమంత్ కుమార్ తో చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు తహశీల్దార్ జె హేమంత్ కుమార్ డిప్యూటీ తహశీల్దార్ జి. సత్య నారాయణ ఆర్. ఐ. ఎం. కృష్ణ మూర్తి నాయుడు మండల సర్వేయర్ ఎం వెంకట రమణ రెవెన్యూ అధికారులు వీఆర్వో లు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభోష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**తె ర్లాం జనవరి 23(, మేజర్ న్యూస్) :**
స్థానిక గ్రంథాలయంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటాన్ని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897 లో ఒడిషా రాష్ట్ర కటక్ లో జానికినాథ్ బోస్ లాయరు తల్లి ప్రభావతి దంపతులకు జన్మించారని తెలిపారు. ఆయన ఇంగ్లీష్ భాష లో అత్యధిక మార్కులు సంపాదించుకున్నారు అని అన్నారు. అలాగే సివిల్ సర్వీసెస్ పరీక్షలో దేశంలో నాల్గవ స్థానంలో నిలిచిన మహా మేధావిగా అభివర్ణించారు.

కాగా స్వాంత్ర త్య ఉద్యమ పోరాట యోధుడు గా గుర్తింపు పొందిన మహా వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె.విస్సు విద్యార్థులు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

### నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా
### చేసేందుకు ఉల్లాస్ శిక్షణ ఎంపీడీఓ

**లక్కవరపుకోట, జనవరి 23, మేజర్ న్యూస్:**
మండలములో వివిధ గ్రామాలలో గల నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ రెండో విడత శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేస్యంగా ఎంపీడీఓ అప్పారావు పేర్కొన్నారు ఎల్ కోట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 1830 మంది నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా చేసే కార్యక్రమం భాగంగా 183 మంది వాలంటరీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు



ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ పాల్గొని మాట్లాడారు పదిమంది నిరక్షరాశు లను అప్పజెప్పి అక్షరాసులుగా చేసే బాధ్యతను ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగినది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి కుమార్ వెలుగు ఏపీఎం జి శ్రీనివాసరావు మండల ట్రైనీ రిసోర్స్ పర్సన్స్ ఐ శ్రీనివాసరావు, రాధాకృష్ణమూర్తి, సీసీ లు వివో ఏలు, పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంతోనే
# అభివృద్ధి సాధ్యం
### బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన

**రామభద్రపురం, జనవరి 23, మేజర్ న్యూస్:**
రాష్ట్రం కోటమీ ప్రభుత్వంతోనే అభివృద్ధి చెందుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు



ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో భాగంగా గ్రామ పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు కాలువలు కోట్లాది రూపాయలతో నిర్మిస్తున్నామని తెలిపారు అలాగే ప్రాధాన్య తా పరంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కోసం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో బుడా ఛైర్మన్ తెంటూ లక్ష్మ నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కరణం విజయ భాస్కర్ రావు ఎంపీడీవో రత్నం తాసిల్దార్ ఆకుల సులోచన రాణి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ బవి రెడ్డి చంద్ర వసంతల తిరుపతిరావు కోటసిర్లం సర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీనివాసరావు బేవర సీతారాం రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావనపాడు సచివాలయంలో కుర్చీలు కాళీ




**సంతబొమ్మాళి, జనవరి 23, (మేజర్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని శాఖలకు సంబంధించిన పనులు అక్కడే జరిగేలా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మండలంలో కొన్ని సచివాలయాల్లో సమయానికి ఒకరిద్దరు మాత్రమే విధులకు హాజరు కావడం నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది . భావనపాడు సచివాలయ సిబ్బంది సమయపాలన లేకపోవడంతో పలు కారణాలతో సచివాలయ వ్యవస్థ నీరుగారుతోంది. ప్రతిరోజు సిబ్బంది సక్రమంగా విధులకు రావడంలేదని వారికి తోచిన సమయానికి రావడం జరుగుతుందని గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో పరిపాలన ప్రజలకు చేరువ చేయాలని సచివాలయ వ్యవస్థ పెడితే అందులో పని చేసే సిబ్బంది పనితీరు వల్ల లక్ష్యం నెరవేరడం లేదని చెప్పాలి.

- మహిళా పోలీస్ మాత్రమే దర్శనం
- సక్రమంగా హాజరుకాని సిబ్బంది
- ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు
- కానరాని అధికారుల పర్యవేక్షణ
- ఇబ్బందుల్లో లబ్ధిదారులు




గురువారం మీడియా బృందం గ్రామ సచివాలయాలు సందర్శనలో భాగంగా భావనపాడు సచివాలయంలో సందర్శించారు. అక్కడ సచివాలయంలో సిబ్బంది పదిమందికి మహిళా పోలీస్ మాత్రమే సమయానికి ఉన్నారు. సిబ్బంది కోసం ఏమయ్యారని ఎక్కడికి వెళ్లారని అడిగితే వెల్ఫేర్ అసిస్టెంట్ ఏరియా మీదకు వెళ్లారని తెలిపారు. మిగతా సిబ్బంది కోసం అడుగగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. సమయానికి సచివాలయం సిబ్బంది వచ్చి ఉంటే బయోమెట్రిక్ వేయడం, హాజరు పట్టికలో సంతకాలు పెట్టి ఉండేవారు. అక్కడ అవేవీ కనిపించకపోవడం గమనర్హం. 11 గంటలకు సచివాలయ సిబ్బంది ఇద్దరు మాత్రమే కనిపిస్తూ కుర్చీలు మాత్రం ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వివిధ పనుల కోసం వచ్చిన గ్రామస్తులకు సచివాలయం సిబ్బంది కోసం నిరీక్షణ తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది పనితీరు, విధుల తదితర వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడంతో ఇలా జరుగుతుందని పలువురు అంటున్నారు. విధులకు నిర్లక్ష్యంగా హాజరయ్యే వారి పట్ల ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో పి జయంత్ ప్రసాద్ ను వివరణ కోరగా సమయపాలన పాటించని, విధులపై నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# బాలికలకు భద్రత కల్పించాలి అంగన్వాడీలు బాధ్యతలు తీసుకోవాలి

## డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ ఫారం కన్వీనర్ పి చిట్టిబాబు



**రామభద్రపురం, జనవరి 23, (మేజర్ న్యూస్):**

బాలికల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా చైల్డ్ రైట్స్ ఫారం జిల్లా కన్వీనర్ పెంకి చిట్టిబాబు కోరారు మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇవాళ కాలంలో బాలికలు మహిళలు పై లైంగిక వేధింపుల దాడులు అత్యాసారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు వీటిపై అంగన్వాడీలు ఎక్కువ దృష్టి సారించి బాలల హక్కులు కాపాడడం బాలల భద్రతపై విస్తృతమైన అవగాహన కల్పించాలని అన్నారు ముఖ్యంగా 18 సంవత్సరాలులోపు పిల్లలు ఎక్కువగా ఈ దాడులకు గురిఅవుతున్నారని ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం జరుగుతున్న అప్పటికి ఈ దాడులు నిరోధించి లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు రాష్ట్రకమిషన్ ఇటీవల ప్రకటించిన వివరాల్లో 2022 నుండి ఇప్పటివరకు 34000 కేసులు నమోదయ్యు అని అన్నారు అలాగే 2012లో బాలల లైంగిక నిరోధికచట్టం ఫోక్సో తెచ్చినప్పటికీ కూడా మహిళలపై దాడులు ఎదొచ్చుగా జరుగుతున్నాయని అన్నారు ఈ బాలికల ఇలా దాడుల కేసులు లక్ష 30000 వేలు వివిధ కోర్టులో పెండింగ్లలో ఉన్నాయని తెలిపారు ఇటీవల ఒక సంస్థ నివేదిక ప్రకారం ప్రతి ఆట బాలికలపై దాడులు పెరుగుతున్నాయని ఇచ్చిన నివేదిక ఆందోళన కలిగిస్తోందని ఆన్నారు ముఖ్యంగా ఈ బాలికలపై దాడులు నిరోధించడానికి.. విలేజ్చైల్డ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అంగన్వాడీలు బాల సంరక్షణ కమిటీలతో కలిసి పనిచేయాలని తెలిపారు శిశు సంక్షేమ శాఖ ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ప్రతి పోలీస్ స్టేషన్లో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ కు కేసులు నివేదించాలని సూచించారు ఈ కార్యక్రమంలోఉమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ బావిరెడ్డి శంకర్రావు పాల్గొన్నారు.

# ఎం ఐ జి లేఅవుట్లు ప్లాట్లు కేటాయింపులో గందరగోళం

## ఆన్లైన్ విధానం తో తలలు పట్టుకున్న అధికారులు

**పలాస,జనవరి 23,మేజర్ న్యూస్**

పలాస మండలం బొడ్డపాడు రెవెన్యూ పరిధిలో గల 150 ఎకరాలలో వేసిన ఎం ఐ జి లేఅవుట్లు ప్లాట్లు కేటాయింపులో గందరగోళం నెలకొంది.ఆన్లైన్ విధానం సరిగా పనిచేయకపోవడంతో అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష లక్కీ డ్రా ప్రక్రియ గురువారం నిర్వహించారు.ఆన్లైన్ డ్రా విధానంలో లబ్ధిదారులు పేర్లు చెప్పకుండా దరఖాస్తు నెంబర్ చెప్పడం విధానం సరిగా లేకపోవడంతో లబ్ధిదారులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు నిలదీయడంతో ఈ ప్రక్రియ గందరగోళంగా మారింది.అంతకు మునుపు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఈ లేఅవుట్ అన్ని వసతులతో నయా పలాసగా రూపాంతరం చెందనున్నదని అన్నారు.సుడా అధికారులు తీరు సక్రమంగా లేదని ఏర్పాట్లు కానీ డ్రా విధానం కూడా సక్రమంగా లేదని అధికారులు తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉద్యోగులకు కేటాయించిన పది శాతం రిజర్వేషన్ పై ఉద్యోగులు కూడా తీవ్ర స్థాయిలో సభా వేదిక ముందుకు వచ్చి ప్రక్రియ సక్రమంగా లేదని పదేపదే చెప్పడంతో దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఈ ప్రక్రియలో కొన్ని లోపాలు కనిపిస్తున్నాయని నేడు జరిగిన డ్రా ప్రక్రియను రద్దు చేస్తూ మరో మారు కొత్తగా డ్రా తీయడం జరుగుతుందని ఈ విషయంపై వాయిదా వేయడం జరుగుతుందని ప్రకటించారు. అదేవిధంగా నేడు దరఖాస్తు చేసుకున్న వారికి డ్రాలో ప్లాట్ రాకపోయినా నిరాశ చెందాల్సిన అవసరం లేదని ఫేజ్ 2 లో వారికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ



బాబురావు,మున్సిపల్ ఈఈ సుగుణాకర రావు, ఆర్డీవో జీ వెంకటేష్, తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, స్థానిక తెదేపా నేతలు పీరికట్ల విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, అంబటి కృష్ణమూర్తి, మల్లా శ్రీనివాసరావు, చంద్రశేఖర్ త్యాడి, సప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**- నూతన స్టోరేజ్ పోయింట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన**



**బొబ్బిలి, జనవరి 23: మేజర్ న్యూస్:**

కూలీలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు.ఈ మేరకు గురువారం బొబ్బిలి ఏఎంసీ మార్కెట్ యార్డులో నూతన స్టోరేజ్ పోయింట్ ను గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) ప్రారంభించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ విజయనగరం వారిచే నిర్వహించబడే ఈ గోడౌన్ ఏర్పాటు చేయడం వలన, సుమారు 44 మంది కళాశీలకు ఉపాధి కల్పించడం జరిగింది. నూతన గోడౌన్ ఏర్పాటు చేసి తమకు ఉపాధి కల్పించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన కు కళాశీలు కృతజ్ఞతలు తెలిపారు.

### పోలాకి మండలం లోని పలువురిని పరామర్శించిన

# మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్





**పోలాకి ,జనవరి 23, మేజర్ న్యూస్:**



పోలాకి పంచాయతీ సర్పంచ్ లిమజ్జి లక్ష్మీనారాయణకులి ఇటీవల కాలు పాక్చర్ అయిందని తెలుసుకొని పరామర్శించిన లిమాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ .లి అలాగే పోలాకి మండలం లికొత్త రేవు గ్రామంలోలి అనారోగ్యంతో బాధపడుతున్న లిరామలక్ష్మి నిలి మరియు పోలాకి మండలం లిడోల గ్రామంలోలి ఇటీవల బైకు ప్రమాదంలో గాయపడ్డ లిఎన్ని రమణలి ని అలాగే అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లికరిమి నారాయణరావులి ని లిధర్మాన కృష్ణదాస్లి పరామర్శించారు. ఆయనతో పాటు డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మరియు ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కణితి కృష్ణారావు, యువజన విభాగం అధ్యక్షులు రెంటికోట త్రినాధ రావు స్థానిక ఎంపీటీసీ తూలుగు అశోక్,స్థానిక నాయకులు అడ్ల శ్రీనివాసరావు, అడ్ల వెంకయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, సోషల్ మీడియా కో కన్వీనర్ డోల సాయి తదితరులు ఉన్నారు.

# తాటితూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**భీమునిపట్నం, జనవరి 23, మేజర్ న్యూస్ :**

భీమిలి మండలం, తాటితూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ సుభాష్ చంద్రబోస్ గారి జీవిత విశేషాలను, ఆయన భారత దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడిన విధానాన్ని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుభక్త సన్యాసి నాయుడు, పోతురాజు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.




# ఫిబ్రవరి 2న డెల్టా రాష్ట్రస్థాయి పరీక్ష

**- ఉప విద్యాశాఖాధికారి మోహనరావు**

**బొబ్బిలి జనవరి 23: మేజర్ న్యూస్:**

ఈ ఏడాది రాష్ట్ర ఆంగ్లభాషోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆంగ్ల భాష సామర్థ్య ప్రతిభ పాటవ పోటీపరీక్షల మాదిరి ప్రశ్నాపత్రాలను బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె. మోహన్ రావు తెలిపారు. బొబ్బిలి మండల వనరుల కేంద్రంలో లక్ష్మీవారం సాయంత్రం మండల విద్యాశాఖ అధికారులు చల్ల లక్ష్మణ రావు, గొట్టా పు వాసు తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెల్టా ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్యాంశాలపై పోటీ పరీక్షలు నిరంతరం గా



నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పదో తరగతి విద్యార్థులను ఈ పోటీ పరీక్షకు సంసిద్ధులు చేయాలని కోరారు. డెల్టా అధ్యక్షుడు యం. విజయ మోహన్ రావు మాట్లాడుతూ ఈ పోటీ పరీక్షల నువచ్చే ఫిబ్రవరి 2 ఆదివారం నాడు రాజా కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపుగా 250 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. బొబ్బిలి నియోజక వర్గ శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కే కే రంగారావు సహకారంతో గత 14 ఏళ్లుగా ఈ పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.15వ రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంగ్లీష్ టీచర్లు హాజరు అవుతున్నారని తెలిపారు.

# తాగడానికి డబ్బులు లేక 200 కోసం హతమార్చారు

**సిఐ కె నారాయణ రావు**

**రామభద్రపురం, జనవరి 23: మేజర్ న్యూస్:**

జనవరి 23 జల్సాలకు అలవాటు పడి తాగడానికి డబ్బులు లేక అభం శుభం తెలియని ఒక వంటరి మహిళను ఇద్దరు తాగుబోతు దండగలు హత్య చేసిన సంఘటన కనుమ పండుగ రోజు కొట్ట క్కి గ్రామంలో జరిగింది. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం కొట్టక్కి గ్రామానికి చెందిన దండు సింహాచలం ఒంటరిగా నివసిస్తుంది. అదే గ్రామానికి చెందిన లో పెట్టి గణేష్, ముత్యాల శ్రీను కలిసి కనుమ రోజు రాత్రి 12 గంటల సమయంలో సింహాచలం మలవిసర్జన కొరకు బయటకు వచ్చింది. మూత్ర విసర్జన చేసుకొని



యధావిధిగా ఇంటిలోకి వెళ్లి పోయింది. అక్కడే మాటు వేసి ఉన్న దుండగులుద్దరూ సింహాచలం అమ్మను తలగడతో ముఖంపై మోదీ హత్య చేశారు. ఎవరికి అనుమానం రాకుండా సింహాచలం అమ్మను ఇంటి పైన ఉన్న ఫ్యానుకు ఆమె చీరతో ఉరి వేసుకున్నట్టు చిత్రీకరించారు. వెంట తెచ్చుకున్న గొడ్డలితో బీరువాని పగలగొట్టి పదివేల రూపాయలు నగదు, ఆమె చెవిలో దిద్దులను ఎత్తుకొని పారిపోయారు. శ్రీను గణేశులు అదే రోజు రాత్రి సమీపంలో ఉన్న చెరువుగట్టు పైకి వెళ్లి ఇద్దరూ చెరో 5000 చొప్పున పంచుకున్నారు. అప్పట్లో పోలీసులు అనుమాన స్పదా మృత్తిగా కేసుగా నమోదు చేశారు. పోలీసులు తనదైన శైలిలో విచారణ చేపట్టి గ్రామానికి చెందిన కొంతమంది సహకారంతో నిందితులను పట్టుకుని విచారించగా సింహాచలం ను తామే హతమార్చమని ఒప్పుకున్నారు. నిందితులు గతంలో చిన్న చిన్న దొంగతనాలు చుట్టుపక్క గ్రామాలలో చేసేవారు. వేలిముద్ర ఆధారంగా నిందితులను గుర్తించి గురువారము అరెస్టు చేశామని సీఐ తెలిపారు నిందితులిద్దరిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారని అన్నారు.

# దేశ్ ప్రేమ్ దివస్

**తగరపువలస, జనవరి 23, మేజర్ న్యూస్ :**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడని ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే నేతాజీ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరించాడని స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు నేతాజీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ మాట్లాడారు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన



అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశారని గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని నేతాజీ భావించారని ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించారని దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డారని జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశారని జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచారని తెలిపారు." మీ రక్తాన్ని ధారపోయండి-మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" వంటి నినాదాలతో ఉద్యమాన్ని నడిపించేవారని 1920 లో సుభాష్ చంద్ర బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ స్థానంలో నిలవడమే కాకుండా ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించి 1921 ఏప్రిల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర పోషించారని విద్యార్థులకు తెలియజేశారు.2021లో నేతాజీ 125వ జయంతి సందర్భంగా మొదటిసారిగా నేతాజీ జయంతిని పరాక్రమ్ దివస్గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక,ఈగల సంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించండి

**గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని**

**పాడేరు, జనవరి 23, (మేజర్ న్యూస్):**

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని అన్నారు.



ఐటిడి ఏ పరిధిలోని 117 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల తెలుగు, హిందీ, ఇంగ్లీషు ఉపాధ్యాయులకు గురువారం స్థానిక తలారిసింగ్, లోచలిపుట్టు, శ్రీకృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పునశ్చరణ తరగతులు నిర్వహించారు. పునశ్చరణ తరగతులలో సంచాలకులు పాల్గొని మాట్లాడారు. ఉప పది పరీక్షలకు హాజరపుతున్న విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని చెప్పారు. సకాలంలో పాఠ్యాంశాలను పూర్తి చేసి విద్యార్థులతో 6విజన్ చేయించాలని అన్నారు. పదవతరగతి పాఠ్యాంశాలపై కార్యచరణ ప్రణాకలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. ప్రతీ విద్యార్థి పదిలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అదే విధంగా కెరీర్ గైడెన్సుపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పది విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రంలో 117 ఆశ్రమ పాఠశాలలకు చెందిన తెలుగు, హిందీ, ఇంగ్లీషు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా శాఖ మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**పిల్లలకు అన్నదాన కార్యక్రమం**

**బొబ్బిలిరూరల్ జనవరి 23:మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ఎన్ డి ఎ కూటమి రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరులశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ కి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆర్ ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం బూర్జవలస, మెట్టవలస సర్పంచ్ లు ఈశ్వరరావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ కోటలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

## తండ్రికి తగ్గ తనయుడు నారాలోకేష్ ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జనవరి 23, మేజర్ న్యూస్ :-**
సీఎం చంద్రబాబు తనయుడు ఐ టి శాఖామంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఎల్ కోట టీడీపీ కార్యాలయంఓ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యములో గురువారం ఘనంగా నిర్వహించారు నియోజక వర్గములోని ముఖ్య నాయకులూ కార్యకర్తలు పాల్గొనగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి రాప్రసాద్ దంపతులు కేక్ కట్ చేసి నారా లోకేష్ సంతోసంగా ఉండాలని భగవంతుడు ఆయురారోగ్యాలుతో జీవించాలి అని దీవ్నిస్తూ ఎమ్మెల్యే దంపతులు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాత గారి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని తండ్రికి తగ్గ తనయుడుగా తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని అందుకుని, యువగళం పాదయాత్రతో ప్రభంజనం సృష్టించి అందరి ఆదరాభిమానాలు నారా లోకేష్ పొందారని కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా సంక్షేమ నిధి ఏర్పాటు చేసి అతి తక్కువ సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కోటికి పైగా సభ్యత్వాల నమోదుతో సరికొత్త చరిత్ర సృష్టించడంలో కీలకపాత్ర పోషించి నవశకానికి నాంది పలికి తన సమర్థతను మరోసారి నిరూపించుకున్న యువకిశోరం గా , ప్రజసేవకై అనునిత్యం అంకితభావంతో పనిచేస్తూ, 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గొప్ప కృషి వలుడుగా ఎమ్మెల్యే పేర్కొన్నారు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, మానవ వనరులు అభివృద్ధి శాఖల మంత్రి గా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ప్రజల కోసం టీడీపీ పార్టీ కోసం నారాలోకేష్ చేస్తున్న సేవలు మరువలేనివి అని ఆమె అన్నారు ఈ కార్యక్రమం లో అన్ని మండలాల మాజీ ఎంపీపీ లు జడ్పీటీసీ లు పార్టీ ప్రెసిడెంట్ లు ఇతర ముఖ్య నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐతమ్‌లో నూతన పుస్తకావిష్కరణ

**టెక్కలి, జనవరి 23, మేజర్ న్యూస్ :-**
టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ఇండ్ ఎంసిఎ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటి) విభాగాధిపతులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నరేష్ తంగుడు, డాక్టర్ పి.రమేష్నాయుడు లతో పాటు సిఎస్ విభాగంలో అసిస్టెం ట్ ప్రొఫెసర్లుగా ఉన్న ఎస్. కల్యాణ్, పేడాడ ప్రియాంకలు నూతనంగా రచించిన 'ఎసెన్సియల్ ఆఫ్ పైతాన్ ప్రోగ్రా మింగ్' అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు గురువారం తన చాంబర్ లో విడుదల చేశారు. బిటెక్ కంప్యూటర్స్ కోర్సు చదువుతున్న విద్యార్దులకు ఈ పుస్తకం వల్ల ఎంతో మేలు కలుగుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావులతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీని వాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రచయితలను అభినందించారు.




## కల్లెంపూడిలో ఉచిత పశువైద్య శిబిరం



**లక్కవరపుకోట, జనవరి 23, మేజర్ న్యూస్ :-**
మండలములోని కి కల్లెంపూడి గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించినట్లు ఎల్ కోట పశువైద్యురాలు కె గాయత్రి తెలిపారు . ఈ సబీరములో భాగంగా 08 కృత్రిమ గర్భధారణ ఇంజెక్షన్లు, 14 చూలు తనిఖీలు, 21 గర్భకోశ వ్యాధులు కు చికిత్సలు, 26 సాధారణ చికిత్సలు, 29 పెయ్యలు మరియు 36 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలలో ( జనవరి14 నుండి జనవరి 30 వరకు) భాగంగా రైతులకు జంతు సంక్షేమం కోసం అవగాహన కల్పించచినట్లు తెలిపారు ఈ నెల 31 వరకు షెడ్యూల్ ప్రకారం నిర్వహించే ఈ శిబిరాలను ఆయాగ్రామాల పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# అక్షరాస్యతలో బాడంగి మండలం ఆదర్శం కావాలి

## ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, జనవరి 23, మేజర్ న్యూస్:**
బాడంగి మండలంలో 100% అక్షరాస్యులుగా చేసి రాష్ట్రానికి తద్వారా దేశానికి అక్షరాస్యతలో బాడంగి మండలం ఆదర్శం కావాలని దానికోసం ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలోఉల్లాస్ శిక్షణా కార్యక్రమం ను నిర్వహించారు దీని లో స్వచ్ఛంద శిక్షణ టీచర్స్, జీవిత కాలంలో ఇబ్బంది పడకుండా అక్షర జ్ఞానాన్ని అందించడమే ప్రధాన ఉద్దేశ్యం అని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మరియు జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశాలు ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు దీని గురించి పింద్రింగివలస ప్రధానోపాధ్యాయులు రవి బాబు పాల్గొని శిక్షకులకు ట్రైనింగ్ ఇచ్చారు ఇందులో ప్రధానంగా అక్షరాస్యత పెంచడం కాకుండా డిజిటల్ లిటరసీ, ఎకనామిక్ లెటర్ససి వంటి అంశాల పైన అలాగే ఫైనాన్షియల్ లెటర్స్ పైన క్లుప్తంగా అవగాహన పరిచారు ప్రతి ఒలంపిక్ టీచర్ కి పదిమంది కి అక్షరాస్యత నేర్పే విధంగా చేస్తూ వారంలో సోమవారం నుండి శనివారం వరకు వచ్చి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న




మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు విజయనగరం నుండి ఈ కార్యక్రమంను నిర్వహాన్ని పర్యవేక్షించడానికి జయరాం దీనిని నిర్వహిస్తున్నటువంటి వెలుగు ఏపీఎం రత్న కుమార్ సీసీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దీని ప్రాథమిక ఉద్దేశం అక్షరాస్యత శాతాన్ని పెంచటం ఏ వ్యక్తి కూడా ఏ రకంగా వారి వారి యొక్క సమయానుకూలంగా తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. ప్రతి వ్యక్తి కచ్చితంగా అక్షర జ్ఞానాన్ని కలిగి ఉండడం వల్ల వారు జీవితంలో కలిగేటటువంటి ఉపయోగాలను వివరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ చేతుల మీదుగా ఉల్లాస్ పోస్టర్లను విడుదల చేశారు.

## మునగవలస జంక్షన్‌లో ఫ్లెక్సీల చించివేత

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకుడు రామినాయుడు**




**ఆమదాలవలస రూరల్, జనవరి 23, మేజర్ న్యూస్**
ఆమదాలవలస మండలం మునగవలస జంక్షన్ వద్ద ఏబీ రోడ్డుపై ఏర్పాటుచేసిన కూటమి నాయకుల ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించి వేసి, ధ్వంసం చేశారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ మునగవలస గ్రామానికి చెందిన యువకులంతా కలిసి రోడ్డు పక్కన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీ ల పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్, తదితర నాయకుల ఫోటోలను ఏర్పాటు చేశారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు ధ్వంసం చేశారని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బగాధి రామినాయుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో నేతాజీ జయంతి

**టెక్కలి, జనవరి 23, మేజర్ న్యూస్ :-**
టెక్కలిలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ కణితి కిరణ్ కుమార్ నేతాజీ చిత్రపటానికి




పూలమాల వేసి నివాళులర్పించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి దేశానికి నేతాజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ జనసేన నాయకులు కుమార్ స్వామి,గౌరయ్య, త్రివేణి రావు, వెంకట్ రమణ, లక్ష్మణ్, గిరి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి నుండి ఆర్థిక సహాయం

**కొత్తూరు జనవరి 23(మేజర్ న్యూస్ )**
పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామా నికి చెందిన పిన్నింటి లక్ష్మణరావు అనేవ్యక్తికి ముఖ్యమంత్రి సహాయానిది నుండి మంజూరైన రెండు లక్షలు రూపాయలు సంభందించిన పత్రాలను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందజేశారు గత కొంత కాలం నుండి కిడ్నీవ్యాధితో బాధ పడుతుండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసాడు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సిపార్స్ మేరకు రెండు లక్షల రూపాయలు వైద్య ఖర్చులు కోసం ముఖ్యమంత్రి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కార్యాలయం జారీ చేసిన సియం రిలీఫ్ (యల్ ఓ సి ) పత్రాలను ఆయన క్యాంపు కార్యలయం లో లక్ష్మణరావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబస్తులకు చెందిన వారు ఇటువంటి ఆర్థిక స్తోమత లేనివారు ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరకాస్తు చేసుకొంటే తగిన ఆర్థికసహాయం అందజేస్తారని అన్నారు. సియం రిలీఫ్ పండ్ ద్వారా ఉదారంగా కూటమి ప్రభుత్వం సహాయం చేస్తుందని స్పష్టం చేశారు. మండల పరిషత్ నేత మండల దేశం నాయకులు లోతు గెడ్డ తులసీ వర ప్రసాదరావు, సీనియర్ దేశం నేత తనయుడు మాజీ సర్పంచ్ ఆగతముడి అరుణ్ కుమార్ ,కుంటి భద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుంభమేళాలో మోనాలిసా సైకత శిల్పం




**ఆమదాలవలస, జనవరి 23, మేజర్ న్యూస్**
ఆమదాలవలస మండలం గాజులకొల్లి వలసకు చెందిన సైకత శిల్పి గేదెల హరికృష్ణ గురువారం మోనాలిసా సైకిత శిల్పాన్ని రూపొందించాడు. మహా కుంభమేళలో పూసలు అమ్మే సాదారణ అమ్మాయిని ఈమధ్య సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్న సందర్భంగా, ఆమె పేదరికాన్ని ఏ ఒక్కరు ఇంతవరకు ప్రచారం చేయలేదు. పూసలు అమ్మే అమ్మాయి అంటూ ప్రచారం చేస్తున్న సందర్భంగా అందం కులం నుంచి పుట్టదు అనే బావన తెలుపుతూ సైకత శిల్పం రూపొందించినట్లు శిల్పి హరికృష్ణ తెలియజేశారు.

## గ్రంథాలయంలో నేతాజీ జయంతి వేడుకలు

**టెక్కలి, జనవరి 23, మేజర్ న్యూస్ :-**
టెక్కలి శాఖా గ్రంథాలయంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి బీ. రూపావతి ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.

# అంపకోత్సవం రోజున అమ్మవాళ్లర్లుకు...

# పోలమాంబ విందు

## ఆ రోజున నరులు వనం గుడికి వెళ్ళరాదు







**మక్కువ, జనవరి 23 , మేజర్ న్యూస్ :-**
మహిమ గల తల్లి శ్రీ పోలమాంబ అమ్మవారి వింతలే కాదు, ఆజ్ఞలు కూడా చేసేవారట. జాతర అనంతరం బుధవారం నాడు అమ్మవారిని అంపకం చేయడం అలనాటిగా వస్తున్న ఆనవాయితీ. అమ్మవారిని అంపకం చేసిన తర్వాత ఆ దినం వనం గుడి కి మానవమాత్రులు ఎవరు వెళ్లకూడదని శంబర పోలమాంబ అమ్మ వారి ఆజ్ఞగా ఈ ప్రాంత ప్రజలు భావిస్తారు. ఆ దినము శ్రీ పోలమాంబ అమ్మవారు తోటి అమ్మవార్లకు వనం గుడి లో విందు ఏర్పాటు చేస్తారట..! అందువల్లనే మానవమాత్రులు వనం గుడి ప్రాంతానికి రాకూడదని అమ్మవారి ఆజ్ఞ . ఇది శతాబ్దాల కిందట జరిగిన వాస్తవ గాధ. శ్రీ పోలమాంబ చరిత్రను స్వర్గీయ కుప్పిలి సూర్యనారాయణ రచించి స్వర్గస్తులైనారు. వారి రచించిన శ్రీ పోలమాంబ అమ్మవారి చరిత్ర పుస్తకం ఆధారంగానే, తుది మెరుగులు దిద్ది, భాషా భావాలు భక్తులకు అవగతమయ్యే రీతిలో శ్రీ పోలమాంబ అమ్మవారి చరిత్ర , అమ్మ వారి మహిమలు భక్తులకు" సూర్య " అందిస్తుంది. ఇది దశాబ్దాలు నాటి కథనం. శ్రీ పోలమాంబ అమ్మవారిని వనం గుడి వద్ద అంపకం చేసిన పిదప , పోలమాంబ తండ్రి అప్పందొర ఇంటికి తిరిగి వచ్చారట . అమ్మవారిని అంపకం చేసిన సమయంలో వనం గుడి వద్ద కంచు చెంబు మరిచిన పోలమాంబ తండ్రి , విడిచిన చెంబును తెచ్చుకునేందుకు వనం గుడికి వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్లారట. ఇంతలో మార్గ మధ్యంలో శ్రీ పోలమాంబ అమ్మవారు తమ తండ్రిని వనం గుడికి రావద్దని నిలువరించారని కథనాలు చెబుతున్నాయి. వనం గుడికి మరల రావలసిన కారణాన్ని పోలమాంబ అమ్మవారు తమ తండ్రిని ప్రశ్నించగా..? తమ తండ్రి అప్పందొర వనం గుడి వద్ద కంచు చెంబు మరువడంతో తెచ్చేందుకు వెళుతున్నట్టు తెలిపారట. అంపకం చేసి వెళ్ళిన పిదప నరులు వనం గుడికి... ఆ దినం రాకూడదు. ఆ దినం న తోటి అమ్మ వార్లలైన ముత్యాలమ్మ, పోలేరమ్మ, పైడిమాంబ, ఎల్లమాంబ, పైడిమారమ్మ అమ్మ వాళ్లందరికీ విందు ఏర్పా టు చేస్తున్నాను. చెంబు కోసం నువ్వు గుడికి రానవసరం లేదు. నీవు ఇంటికి వెళ్లేసరికి చెంబు ఇంట్లో ఉంటుందని చెప్పి తండ్రిని ఇంటికి మార్గ మధ్యము నుండే పంపించారట. అమ్మవారి చెప్పిన విధంగానే శ్రీ పోలమాంబ అమ్మవారి తండ్రి అప్పందొర ఇంటికి వచ్చి చూసేసరికి అమ్మవారి ఘటాల ఉన్న చోట వనం గుడి లో తాను మరిచిన కంచు చెంబు కనిపించడం తో అమ్మ వారి మహిమలు, నిదర్శనానికి నిశ్చేష్టుడయ్యాడు. నేడు మనషి లో రాక్షసత్వం చోటు చేసుకుంటుంది. రాగద్వేషాలు పెరిగిపోతున్నాయి. దేనికి లొంగని మనిషి దైవం ముందు తల దించుకున్నాడు. కానీ... మనిషిలో స్వార్థం మారలేదు. దుష్టబుద్ధి నశించలేదు. అందుకే మనకు అమ్మవారు దూరమవుతున్నారు.

## ధర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**సరుబుజ్జిలి, జనవరి 23, మేజర్ న్యూస్**
సరుబుజ్జిలి - బూర్జ మండలాల పరిధిలో క్రిటికల్ ధర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గురువారం ఏపీ జెన్కో ఆధ్వర్యంలో ఇంజనీర్ల కమిటీ బృందం స్థల పరిశీలన చేశారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో భూ పరిస్థితులను, వాతావరణ అనుకూలతలను అధ్యయనం చేయటానికి ఈ కమిటీ పర్యటించారు. యువతకు ఉపాధి అవకాశాలు కలగాలంటే పరిశ్రమలు రావాలని ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే నాణ్యమైన విద్యుత్ అందించాలని, అందుకే విద్యుత్ తయారీకి అనువైన ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రామాల ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. అందరి సహకారంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ పరిశీలన లో టిడిపి సీనియర్ నాయకులు శివ్వాలా సూర్యం, మార్కుఫెడ్ స్టేట్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



## లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌లో అన్నదానం

**ఆమదాలవలస, జనవరి 23, మేజర్ న్యూస్**
తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఆమదాలవలసలో గల అన్న క్యాంటీన్ లో గురువారం మధ్యాహ్నం భోజనానికి అయ్యే ఖర్చును తమ్మినేని సంతోష్ కుమార్ అందజేశారు. పేదలకు 5 రూపాయలకే భోజనం అందించే ఈ క్యాంటీన్ లో ఉచితంగా పేదలకు భోజనాలు పంపిణీ చేశారు. లోకేష్ అన్న యువ నాయకత్వంలో, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందజేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మంత్రి లోకేష్ మరెన్నో జరుపుకోవాలని టిడిపి నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని ఆనందరావు, తమ్మినేని అప్పలనాయుడు, తమ్మినేని నాని, కంచరాన లోకేశ్వరరావు, పైడి నరేష్, ఎండ భీష్మ, దానేటి రాజశేఖర్, బెండి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**పాలకొండ, జనవరి 23,మేజర్ న్యూస్**
పాలకొండ నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పాలకొండలో వేంచేసి ఉన్న శ్రీ కోట దుర్గ అమ్మవారి సన్నిధిలో గురు వారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను అమ్మవారి సన్నిధిలో జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో పాలకొండ పట్టణ నాయకులు గంట సంతోష్, మండల పార్టీ నాయకులు గండి రామినాయుడు,రాష్ట్ర కార్య దర్శి కర్నెన అప్పలనాయుడు, కిమిడి కసిం నాయుడు, తేజోవతి, పడాల రాంబాబు,భోగదివెంకట రమణ.గార ప్రవీణ్, సుంకరి అనిల్,జన సేన జానీ,కూటమి నాయకులు కార్యకర్తలు పెద్దలు అందరూ పాల్గొని కేకు కట్ చేశారు.

